తెలంగాణ స్వరాష్ట్ర సమరయోధ పత్రిక
# జనంసాక్షి
www.janamsakshi.org
మెదక్ - మహబూబ్‌నగర్
సంగారెడ్డి | సిద్దిపేట
జోగులాంబ గద్వాల
వనపర్తి | నారాయణపేట
నాగర్ కర్నూల్
గురువారం
04 ఏప్రిల్ 2024
పేజీలు : 08



# కురుమ యాదవులను ఆదుకుంటాం..!

- గొర్రెల కోసం కట్టిన డీడీలను తిరిగి వారి ఖాతాలలో జమ చేసేందుకు కృషి చేస్తా
- ఎమ్మెల్యే యెన్నం శ్రీనివాస్ రెడ్డి



**మహబూబ్ నగర్ బ్యూరో (జనం సాక్షి)**

కురుమ యాదవులను అన్ని విధాలుగా ఆదుకుంటామని మహబూబ్ నగర్ ఎమ్మెల్యే యెన్నం శ్రీనివాసరెడ్డి అన్నారు. కాంగ్రెస్ పార్టీ మహబూబ్ నగర్ పట్టణ అధ్యక్షులు లక్ష్మణ్ యాదవ్ అధ్యక్షతన, గొర్రెల కాపరుల సంక్షేమ సంఘం అధ్యక్షులు శాంతన్న ఆధ్వర్యంలో బుధవారం జిల్లా కేంద్రంలోని రైస్ మిల్లర్స్ అసోసియేషన్ బిల్డింగులో బుధవారం జరిగిన యాదవ సోదరుల ఆత్మీయ సమ్మేళనంలో ఆయన ముఖ్య అతిథిగా హాజరై ప్రసంగించారు. నాడు శ్రీకృష్ణుడు ధర్మం వైపు నిలబడి అధర్మాన్ని ఓడించాడని, అసెంబ్లీ ఎన్నికల్లో అధర్మాన్ని ఓడించడానికి, ధర్మాన్ని గెలిపించడానికి యాదవులు ధర్మం వైపు నిలిచి కాంగ్రెస్ పార్టీ కి గెలిపించేందుకు కీలక పాత్ర పోషించారని, అలాంటి యాదవులను తమ ప్రభుత్వం అన్ని రకాలుగా ఆదుకుంటుందని ఆయన హామీ ఇచ్చారు. 5లో..

## పకడ్బందీగా వాహనాల తనిఖీ నిర్వహించాలి

**డి.ఎస్పి ఎన్ లింగయ్య**

**నారాయణపేట జిల్లా బ్యూరో(జనం సాక్షి):**



పార్లమెంట్ ఎన్నికల కోడ్ అమల్లో ఉన్నందున జిల్లాలో ఏర్పాటుచేసిన రాష్ట్ర సరిహద్దు బోర్డర్ చెక్ పోస్ట్‌లు, అంతర్ జిల్లా బోర్డర్ చెక్పోస్టుల వద్ద వాహనాలు పకడ్బందీగా తనిఖీలు నిర్వహించి సంబంధిత వివరాలు రిజిస్టర్లో నమోదు చేయాలని డి.ఎస్పి తెలిపారు. బుధవారం సాయంత్రం మరికల్ పోలీస్ స్టేషన్ పరిధిలోని అంతర్ జిల్లా చెకోపోస్ట్ అయిన లాల్కోట చెక్పోస్ట్‌ను డిఎస్పి లింగయ్య ఆకస్మికంగా తనిఖీ నిర్వహించారు. అనంతరం డీఎస్పీ పోలీసులతో పాటు వాహనాలు తనిఖీ నిర్వహించారు. 5లో..

## అలసత్వం వద్దు బూత్ స్థాయిలో అందరూ పని చేయాలి

**పార్లమెంట్ ఎన్నికల మహబూబ్ నగర్ అసెంబ్లీ నియోజకవర్గం బిజెపి ఇంచార్జి రాజేందర్ రెడ్డి**

**మహబూబ్ నగర్ బ్యూరో (జనం సాక్షి)**



పార్లమెంట్ ఎన్నికల్లో మహబూబ్ నగర్ బిజెపి పార్టీ అభ్యర్థి డీకే అరుణ గెలుపుకు పార్టీ శ్రేణులు కష్టపడి పని చేయాలని బూత్ స్థాయిలో ప్రతీ ఒక్క ఓటర్‌ను కలిసి కేంద్ర ప్రభుత్వం ప్రవేశపెడుతున్న సంక్షేమ పథకాలను వివరించాలని పార్లమెంట్ ఎన్నికల మహబూబ్నగర్ అసెంబ్లీ నియోజకవర్గం బిజెపి ఇంచార్జ్ రాజేందర్రెడ్డి పార్టీ శ్రేణులకు పిలుపునిచ్చారు. 5లో..

## ఈవీఎం, వివి ప్యాడ్ యంత్రాల ర్యాండమైజేషన్ పూర్తి



**జిల్లా కలెక్టర్ సంతోష్**

**గద్వాల నడిగడ్డ, మార్చి 3 (జనం సాక్షి)**

పారదర్శకంగా రాజకీయ పార్టీల ప్రతినిధుల సమక్షంలో మొదటి దశ ఈవిఎం, వివి ప్యాడ్ యంత్రాల ర్యాండమైజేషన్ పూర్తి చేశామని జిల్లా కలెక్టర్, ఎన్నికల అధికారి బి. యం. సంతోష్ అన్నారు. బుధవారం కలెక్టర్ కార్యాలయంలోని కాన్ఫరెన్స్ హాలులో జిల్లా అదనపు కలెక్టర్ ముసిని వెంకటేశ్వర్లు, ఆర్డిఓ రామచందర్ లతో కలసి జిల్లా ఎన్నికల అధికారి, జిల్లా కలెక్టర్ బి. యం. సంతోష్ ఈవిఎం యంత్రాల మొదటి దశ ర్యాండమైజేషన్ ప్రక్రియ నిర్వహించారు. ఈ సందర్భంగా అయన మాట్లాడుతూ, ఎన్నికల కమిషన్ నిర్దేశించిన మార్గదర్శకాల ప్రకారం పారదర్శకంగా ఈవిఎం యంత్రాల ర్యాండమైజేషన్ ప్రక్రియను రాజకీయ పార్టీల ప్రతినిధుల సమక్షంలో చేపట్టామని అన్నారు. 5లో..

## ప్రభుత్వ భూముల్లో అక్రమ నిర్మాణాలు..?

**మామూళ్ల మత్తులో అధికారులు**

**కొల్చారం ఏప్రిల్ 03 (జనం సాక్షి)**



కొల్చారం మండలం పోతన్ శెట్టిపల్లి, దుంపలకుంట గ్రామాలలో ప్రభుత్వ భూముల్లో అక్రమ నిర్మాణాలపై చర్యలు తీసుకుంటామని తహసిల్దార్ గఫూర్ మియా తెలిపారు. అసైన్డ్ భూముల్లో అక్రమంగా నిర్మాణాలు చేపట్టిన విషయమై తమ దృష్టికి వచ్చిందని ఆయన అన్నారు. క్షేత్రస్థాయిలో రెవెన్యూ అధికారుల తో సర్వే చేయించి అక్రమంగా నిర్మాణాలు చేపట్టిన వారిపై చర్యలు తీసుకుంటామని ఆయన అన్నారు. ప్రభుత్వ భూముల రక్షణ కోసం కృషి చేస్తున్నామని ఎవరైనా అక్రమంగా అసైన్డ్ భూముల్లో నిర్మాణాలు చేపడితే చట్ట ప్రకారం చర్య తీసుకుంటామని అన్నారు. అయితే గతంలో జిల్లా అదనపు కలెక్టర్ వెంకటేశ్వర్లు అక్రమ నిర్మాణాలపై చర్యలు తీసుకోవాలని అధికారులకు చెప్పినప్పటికీ అధికారులు ఎలాంటి చర్యలు తీసుకోకపోవడంపై తీవ్ర విమర్శలు ఎదురవుతున్నాయి. గతంలోనే పంచాయతీ కార్యదర్శులు నోటీసులు ఇచ్చినప్పటికీ అక్రమ నిర్మాణాలపై మాత్రం ఎలాంటి చర్యలు తీసుకోలేదని స్థానికులు ఆరోపిస్తున్నారు. ఇప్పటికైనా అధికారులు స్పందిస్తారో లేదో తెలియని పరిస్థితి నెలకొంది.

# డబ్బులు పోయాక బాధపడడం కంటే అవగాహనతో వ్యవహరించి జాగ్రత్త పడండి

## సైబర్ క్రైమ్ డీఎస్పీపి సత్తయ్య

**గద్వాల నడిగడ్డ, మార్చి 3 (జనం సాక్షి)**

యోనో, ఇతర బ్యాంక్ అప్‌ల పేరుతో మీ పాన్ కార్డును అప్డేట్ చేసుకోవాలని వచ్చే బ్లూ కలర్ లింకు మెసేజ్‌లను మొబైల్ వినియోగదారులు క్లిక్ చేసి వారు అడిగే వివరాలు ఎంట్రీ చేసి సైబర్ క్రైమ్‌కు గురై తమ విలువైన డబ్బులు పోగొట్టుకోవద్దని జిల్లా హైదరాబాద్ సైబర్ క్రైమ్ డీఎస్పీపి. సత్తయ్య హాస్పిటల్ సిబ్బందికి సూచించారు. బుదవారం జిల్లా ఎస్పీ రితిరాజ్ ఆదేశాల మేరకు సైబర్ జాగృతి దివాస్ సందర్భంగా డిస్ట్రిక్ట్ సైబర్ క్రైమ్ బ్యూరో అధ్వర్యంలో జిల్లా ఏరియా హాస్పిటల్ లోని వైద్య సిబ్బందికి సైబర్ నేరాలకు గురికాకుండా తీసుకోవాల్సిన జాగ్రత్తలపై హైదరాబాద్ సైబర్ క్రైమ్ డీఎస్పీ పి.సత్తయ్య, జిల్లా పోలీస్ కార్యాలయ సైబర్ సెల్ ఇన్స్పెక్టర్ రాజు అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా డి. ఎస్పీ మాట్లాడుతూ కొత్త కొత్త సాంకేతిక పరిజ్ఞానంతో జరుగుతున్న సైబర్ నేరాల పట్ల ప్రతి ఒక్కరు జాగ్రత్తగా ఉండాలని అన్నారు. డబ్బుల పోయాక బాధపడటం కంటే అవగాహనా తో వ్యవహరించి జాగ్రత్తగా ఉండాలని అన్నారు. ముఖ్యంగా బ్యాంక్ అదికారులు ఎవరు కూడా ఫోన్ చేసి ఓటిపి వివరాలు అడగరు అనే విషయాలను గుర్తించాలని ,బ్యాంక్ వారు ఏలాంటి మెసేజ్ లు గాని, లింక్స్ పంపరని గ్రహించాలని, ఏమైన సందేహాలు ఉంటే బ్యాంక్‌కు



వెళ్లి నిర్ధారించుకోవాలి అని అన్నారు. ప్రజలు ,గ్రూప్ లలో లేదా వ్యక్తిగత నెంబర్ లకు అపరిచిత వ్యక్తుల నుండి యస్ ఎం ఎస్, ఇ మెయిల్, వాట్సాప్, ట్విట్టర్ ద్వారా వచ్చే బ్లూ కలర్ లింక్స్ ను క్లిక్ చేసి మోసపోవద్దని, అలా వచ్చే మెసేజ్‌లకు స్పందించవద్దు, చిన్న చిన్న తప్పిదాలతో తాము కష్ట పడి సంపాదించిన డబ్బును పోగొట్టుకోవద్దని ప్రజలకు సూచించారు. సైబర్ క్రైమ్ సెల్ ఇన్స్పెక్టర్ రాజు మాట్లాడుతూ సైబర్ నేరాగాళ్ళు కొత్త కొత్త ఆలోచనలతో సైబర్ నేరాలకు పాల్పడుతున్నారని ముఖ్యంగా ఐపిఎల్ క్రికెట్ సందర్భంగా యువత ఐపీఎల్ డ్రీమ్ లేవెన్ అప్లికేషన్‌లో ఇన్వెస్ట్మెంట్ పెట్టీ రెండు టీమ్ లలో బెస్ట్ ఒక టీమ్ను సెలెక్ట్ చేసుకుంటారని వారు ఆడే ర్యాంకును బట్టీ తద్వారా పెట్టిన అమౌంట్‌కు అదనంగా డబ్బుల వస్తుంటాయాని ఆ క్రమంలో సైబర్ నేరగాళ్లు అప్లికేషన్‌లు పంపించి మేము మంచి టీం ను సెలక్ట్ చేస్తాము అని చెప్పి మన యూజర్ ఐడీ అడుగుతారని అవి మనం ఆశకు పోయి ఇచ్చినట్లు అయితే పలితంగా మన డేటా వాళ్ళకు వెళ్లిపోవడం వాళ్ల డబ్బులు కోల్పోవడం జరుగుతుందని, మరో విధంగా ఫీడెక్స్ కొరియర్ పేరుతో మన ఫోన్ లకు కాల్ చేసి పోలీసులము అంటూ మీరు పెట్టిన ఆర్డర్ లో డ్రగ్స్ వచ్చాయని కావున మిమ్ములను అరెస్ట్ చేస్తామని లేడంటే డబ్బులు వేయాలని బెదిరిస్తారని ఎవరూ కూడా డబ్బులు వేయకుండా లోకల్ పోలీస్ అధికారుల దృష్టికి తీసుకెళ్లాలని సూచించారు. ఆన్లైన్ లో తక్కువ రేటుకు విలువైన వస్తువులు వస్థయంటే నమ్మి సైబర్ నేరాలకు గురి కావద్దని,అలాగే మిసో లో ఆన్లైన్ షాపింగ్ చేయడం వల్ల మీకు కొన్ని లక్షల లాటరీ తాకిందని అవి పంపడానికి కొత్త రిజిస్టర్ ఫీ అంటూ సైబర్ మోసగాళ్ళు మోసం చేసే ప్రయత్నం చేస్తారని అట్టి వాటి పై జాగ్రత్తగా ఉండాలని సూచించారు. ఎవరైనా సైబర్ నేరాలకు గురైన వెంటనే స్పందించి 1930 కి కాల్ చేస్తే మోసపూరిత డబ్బు సైబర్ నేరగాళ్ల చేతికి పోకుండా ఫ్రీజ్ చేయవచ్చు, ఎన్ సి ఆర్ పి పోర్టల్ లో ఫిర్యాదు చేస్తే సంబంధిత పోలీస్ స్టేషన్ వారు తక్షణమే స్పందిస్తారు. తద్వారా పోయిన డబ్బులు రికవరీ చేసుకునే అవకాశం ఉందని అన్నారు. ఈ కార్యక్రమం లో హాస్పిటల్ సూపరింటెండెంట్ డాక్టర్ కిశోర్ కుమార్, డాక్టర్ ఉషాలి, సైబర్ సెల్ సిబ్బంది రమేష్ చారి, 50 మంది హాస్పిటల్ సిబ్బంది పాల్గొన్నారు.




## రాష్ట్రీయ కళామంచ్ 'సింగిడి' కార్యక్రమాన్ని జయప్రదం చేయాలి

### ఎబీవిపి రాష్ట్ర నాయకులు యస్.వినయ్ కుమార్

**మక్తల్ ఏప్రిల్ 03 (జనం సాక్షి)**

అఖిల భారతీయ విద్యార్థి పరిషత్ మఖ్తల్ శాఖ ఆధ్వర్యంలో రాష్ట్రీయ కళామంచ్ సింగిడి- 2024కి సంబంధించిన పోస్టర్స్ స్థానిక మఖ్తల్ ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో ఆవిష్కరించారు. ఈ సందర్భంగా రాష్ట్ర కార్యవర్గ సభ్యులు యస్. వినయ్ కుమార్ మాట్లాడుతూ విద్యార్థులు అన్ని రంగాలలో రాణించాలని, వారిలో ఉన్న కళనైపుణ్యాలను కూడా వెలుగులోకి తీసుకు రావాలి అనే ఉద్దేశంతో అఖిల భారతీయ విద్యార్థి పరిషత్ రాష్ట్రీయ కళామంచ్, "సింగిడి" పేరుతో ప్రతీ సంవత్సరం ఎంతో మంది విద్యార్థి కళాకారులను వెలుగులోకి తీసుకు రావడం జరుగుతుందన్నారు. సాంస్కృతిక పోటీలను ఈ సంవత్సరం ఉస్మానియా యూనివర్సిటీ వేదికగా ఏప్రిల్ 20,21 తేదీలలో నిర్వహించడం జరుగుతుందన్నారు. విద్యార్థులు వారి కళానైపుణ్యాలను ప్రపంచానికి పరిచయం చేసేందుకు రాష్ట్రీయ కళామంచ్ సింగిడి- 2024 పేరుతో విద్యార్థుల ముందుకు తెచ్చామన్నారు. విద్యార్థులు అధిక సంఖ్యలో పాల్గొని విజయవంతం చేయాలని కోరారు. నగర కార్యదర్శి వంశీ, నిహల్, నవీన్, మహేష్, రాజు, కళాశాల విధ్యార్థులు తదితరులు పాల్గొన్నారు.



## ఈనెల 5న డీకే బంగ్లాలో రైతు దీక్ష

### జిల్లా అధ్యక్షుడు రామచంద్రారెడ్డి

**గద్వాల నడిగడ్డ, మార్చి 3 (జనం సాక్షి)**

భారతీయ జనతా పార్టీ రాష్ట్ర పార్టీ పిలుపుమేరకు బీజేపీ జాతీయ ఉపాధ్యక్షురాలు డికె. అరుణ సూచన మేరకు ఈ నెల 5న ఉదయం 10 గంటలకు రైతు దీక్ష కార్యక్రమం జిల్లా బిజెపి కార్యాలయం డికె. బంగ్లా లో ఉంటుందని బుధవారము బిజెపి జోగులాంబ గద్వాల జిల్లా అధ్యక్షుడు ఎస్. రామచంద్ర రెడ్డి విలేఖరుల సమావేశంలో తెలిపారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి డిసెంబర్ 9న 2 లక్షలురూపాయలు రుణమాఫీ చేస్తానని క్వింటాలకు బోనస్ 500 రూపాయలు ఇస్తానని చెప్పి, రైతుబంధు 15,000 రూపాయలు, కౌలు రైతులకు 12,000 రూపాయలు మొదలైన సమస్యలపై జిల్లా కార్యాలయం లో రైతు దీక్ష చేయడం జరుగుతుందనీ ,బిజెపి రాష్ట్ర నాయకులు, జిల్లా నాయకులు సీనియర్ నాయకులు హాజరు కావాలని జిల్లా అధ్యక్షుడు రామచంద్రారెడ్డి అన్నారు. అలాగే ఈనెల 6న ఉదయం 8 గంటలకు భారతీయ జనతా పార్టీ ఆవిర్భావం దినోత్సవం సందర్భంగా సొంత కార్యాలయలలో ఇండ్ల పైన బిజెపి జెండా ఎగరవేయలని అన్నారు. ఈ కార్యక్రమంలో పట్టణ ప్రధాన కార్యదర్శి రవికుమార్ ఎక్బోటే, అసెంబ్లికి పోటీచేసిన అభ్యర్థి బలిగేర శివా రెడ్డి,అసెంబ్లీ కన్వీనర్ రామాంజనేయులు,ఓబీసీ మోర్చా దాస్,ఐటి సెల్ కన్వీనర్ చిత్తారి కిరణ్, మండల అధ్యక్షులు హానిమి రెడ్డి, నాగప్ప, ఉప్పరి గోపాల క్రిష్ణ,సీనియర్ నాయకులు తిరుమల్ తదితరులు ఉన్నారు.

## కాంగ్రెస్ పార్టీ మాదిగలకు జనాభా దామాషా ప్రకారం ఎంపీ టికెట్ ఇవ్వాలి

- తెలంగాణ దండోరా వ్యవస్థాపకులు మీసాల రాము మాదిగ
- మాల సోదరులకు వ్యతిరేకం కాదు మా వాటా అడుగుతున్నాం!

**వీపనగండ్ల, ఏప్రిల్ 4 (జనం సాక్షి)**

మాదిగ కులస్తులను కాంగ్రెస్ పార్టీ విస్మరిస్తుందని, మాదిగలకు జనాభా దామాషా ప్రకారం రెండు ఎంపీ సీట్లు కేటాయించవచ్చుని కానీ కాంగ్రెస్ పార్టీలో మాదిగలకు ఎవ్వరికీ ఎంపీ టికెట్ ఇవ్వలేదని బాధపడ్డారు. మాదిగలు అందరూ చైతన్య కావాల్సిన అవసరం ఎంతైనా ఉందని, తెలంగాణ దండోరా వ్యవస్థాపక రాష్ట్ర అధ్యక్షుడు మీసాల రామన్న మాదిగ అన్నారు. ఈ సందర్భంగా మీసాల రామన్న మాట్లాడుతూ.. కాంగ్రెస్ ప్రభుత్వం మరోసారి పునరాలోచన చేసి, రెండు పార్లమెంటు స్థానాలను మాదిగలకు



కేటాయించి, సికింద్రాబాద్ కంటోన్మెంట్ నియోజకవర్గం అసెంబ్లీ టికెట్ తెలంగాణ ఉద్యమకారుడు, ఎస్సీ కార్పొరేషన్ మాజీ చైర్మన్ డాక్టర్ పిడమర్తి రవి కి కేటాయించాలని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ని డిమాండ్ చేశారు. తెలంగాణలో 17 పార్లమెంటు స్థానాలు ఉంటే, అందులో 3 ఎస్సీ రిజర్వుడు స్థానాలు. జనాభా ధమాషా ప్రకారం మాదిగలకు 2 పార్లమెంటు స్థానాలు రావాలి, కానీ కాంగ్రెస్ ప్రభుత్వం మాదిగలకు ఒక్క పార్లమెంటు సీటు కూడా కేటాయించలేదు. నాగర్ కర్నూల్, పెద్దపల్లి, వరంగల్ పార్లమెంటులో ఉండే మాదిగలను చైతన్యం చేస్తూ, రెండు పార్లమెంట్ స్థానాలు సాధించేవరకు ఉద్యమాలు చేస్తామని తెలిపారు. తెలంగాణ దండోరా మాలలకు వ్యతిరేకం కాదని, మల్లు రవికి వ్యతిరేకం కాదని జనాభా దమాషా ప్రకారం మాదిగలకు రావాల్సిన వాటా అడుగుతున్నామని ఆయన అన్నారు. మాలలు కూడా మాదిగలకు మద్దతుగా ఉన్నారని తెలిపారు. త్వరలో అన్ని మాదిగ సంఘాల నాయకులతో కలిసి భవిష్యత్ కార్యచరణ ప్రకటిస్తామని తెలిపారు. ఈ కార్యక్రమంలో తెలంగాణ దండోరా రాష్ట్ర ప్రధాన కార్యదర్శి కల్మోరి రాములు మాదిగ, రాష్ట్ర కార్యదర్శి మంతటి గోపి మాదిగ, నాగర్ కర్నూల్ జిల్లా అధ్యక్షుడు బొల్లి విష్ణు మాదిగ, కొల్లాపూర్ తాలూకా అధ్యక్షుడు రాజగోపాల్ మాదిగ తదితరులు పాల్గొన్నారు.

## పెన్షనర్స్ సమస్యలను పరిష్కరించాలి

**మక్తల్ ఏప్రిల్ 03 (జనంసాక్షి)**

పెన్షనర్స్ సమస్యలను పరిష్కరించాలని పెన్షనర్స్ సంఘ అధ్యక్షుడు విశ్రాంత పీఈటి బి.గోపాలం తెలిపారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ పెన్షనర్స్‌కు రావలసిన పెండింగులో ఉన్న 4 డీఆర్లను ఈసీ అనుమతితో విడుదల చేసి, ఏక మొత్తంలో నగదు రూపంలో ఉగాది కానుకగా చెల్లించాలని కోరారు. పెన్షనర్లకు ఉచిత వైద్య సేవలను అందించాలని, పిఆర్సి ప్రకటించి 30% పిట్ మెంట్ అమలు పరచాలని అన్నారు. చాలాకాలంగా ప్రభుత్వము వద్ద ఉన్న పెన్షనర్ల పెండింగ్ బిల్లులను ఇ కుబేర ద్వారా కాకుండా, అన్ని బిల్లులను ట్రెజరీల ద్వారా చెల్లించాలని కోరారు. జీవన వ్యయము విపరీతంగా పెరిగినందువలన పెన్షనర్లకు కనిష్ట పెన్షన్ ను రూ. 30,000 చెల్లించాలని, పెన్షనర్లు కమిటేషన్ ద్వారా పొందిన మొత్తాన్ని 15 సంవత్సరములు కాకుండా 12 సంవత్సరములకు తగ్గించి రికవరీ చేయాలని, వడ్డీ రేట్లు, ద్రవ్యోల్బణ, జీవన వ్యయము అంశాలను పరిగెలోనికి తీసుకొని 12 సంవత్సరాల కుదించాలని ప్రభుత్వానికి విజ్ఞప్తి చేశారు. ప్రస్తుతము పెన్షనర్లకు పెన్షన్ నాలుగో తేదీ లోపల చెల్లిస్తున్నందుకు ప్రభుత్వానికి బి.గోపాలం కృతజ్ఞతలు తెలియజేశారు. ఈ విలేకరుల



సమావేశంలో మక్తల్ పెన్షనర్స్ సంఘం అధ్యక్షుడు బి. గోపాలం, ప్రధాన కార్యదర్శి బి. భాస్కర్, కోశాధికారి సిద్ధి లింగయ్య, రాష్ట్ర ఆర్గనైజింగ్ సెక్రెటరీ సూర్య ప్రకాష్, ఉపాధ్యక్షుడు కిష్టయ్య గౌడ్ పాల్గొన్నారు.

# విజయవంతమైన ఉచిత కంటి వైద్య శిబిరం

**మఖ్తల్ ఏప్రిల్ 03 (జనంసాక్షి)**

ఉచిత కంటి వైద్య శిబిరం విజయవంతం అయ్యింది. లయన్స్ క్లబ్ సేవా భవనం నందు లయన్ రామ్ రెడ్డి కంటి ఆసుపత్రి వారి సౌజన్యంతో లయన్స్ క్లబ్ మక్తల్ భీమా ఆధ్వర్యంలో, లయన్ బి.అంబాదాస్ రావు అధ్యక్షతన లయన్ అనుగొండ శ్రీనివాసులు విజన్ డిస్ట్రిక్ట్ చైర్ పర్సన్ సహకారంతో తొమ్మిదవ ఉచిత మెగా కంటి వైద్య శిబిరం విజయవంతమైంది. సర్వేంద్రియానం నయనం ప్రధానం. చూపు లేని వారికి ,కంటి పొరలు ఉన్నవారికి కంటి సమస్యలతో బాధపడుతున్న వారికి లయన్స్ క్లబ్ మక్తల్ భీమ నుంచి కంటి శస్త్ర



చికిత్సలు చేయించి ఈ సంవత్సరము ఇప్పటివరకు సుమారు 350 మందికి మక్తల్ నియోజకవర్గం స్థాయిలో చూపుని ప్రసాదించిన ఘనత లయన్స్ క్లబ్ ఆఫ్ మక్తల్ భీమా దక్కిందని అధ్యక్షుడు అంబా దాస్ రావు తెలిపారు. బుధవారం నిర్వహించిన శిబిరంలో 120 మందికి పైగా కంటి పరీక్షలు నిర్వహించగా 40 మందికి కంటి పొరల సమస్యలు ఉన్నట్టుగా గుర్తించి వారిని కంటి ఆపరేషన్ నిమిత్తం మహబూబ్ నగర్ జిల్లా రామ్ రెడ్డి లయన్ హాస్పిటల్ కు ప్రత్యేక వాహనంలో తరలించామని అన్నారు. ఈ కార్యక్రమంలో సెక్రటరీ మఠం వాదిరాజ్, కోశాధికారి అంజన్ ప్రసాద్, రీజియన్ చైర్ పర్సన్ ఎస్ రమేష్ రావు, జాయింట్ సెక్రటరీ లయన్ పృథ్వీరాజ్, లయన్ సత్యాంజనేయులు తదితరులు పాల్గొన్నారు.



## పటేల్ నాగిరెడ్డి మృతి పట్ల సంతాపం తెలిపిన మాజీ మంత్రి నిరంజన్ రెడ్డి

**వనపర్తి బ్యూరో ఏప్రిల్ 03 (జనం సాక్షి)**

రేవెల్లి మండల కేంద్రాన్నికి చెందిన పటేల్ నాగిరెడ్డి బుధవారం మృతిచెందిన విషయం తెలుసుకున్న సింగిరెడ్డి నిరంజన్ రెడ్డి పార్థీవ దేహాన్నికి పూలమాలలు సమర్పించి శ్రద్దాంజలి ఘటించారు. ఆయన వెంట నాయకులు కార్యకర్తలు ఉన్నారు.



## ఏపీజీవీబీ రాయికోడ్ బ్రాంచ్ మేనేజర్ చేతుల మీదుగా పీఎంజేజేబీవై చెక్ అందజేత

**రాయికోడ్ ఏప్రిల్ 03 (జనం సాక్షి)**

రాయికోడ్ మండల సిరూర్ గ్రామానికి చెందిన రాగపురం మీన ప్రమాద వశాత్తు మరణించారు. తను రాయికోడ్‌లో గల ఏపీజీవీబీ బ్యాంకులో బ్యాంకు అధికారుల సూచనతో పీఎంజేజేబీవై ఇన్సూరెన్స్ చేసుకోవడం జరిగింది. అ ఇన్సూరెన్స్ క్లైమ్ చేయడం ద్వారా వచ్చిన రెండు లక్షల(2,00,000)ఇన్సూరెన్స్ డబ్బులను నామిని అయిన తన భర్త రాగాపురం మల్లేష్‌కు ఏపీజీవీబీ రైకొడే బ్రాంచ్ మేనేజర్ సురేంద్ర చేతుల మీదుగా రెండు లక్షల చెక్కును అందించారు. అనంతరం బ్యాంక్ మనేజర్ సురేంద్ర మాట్లాడుతూ ప్రతి ఖాతాదారుడికి ఇన్సూరెన్స్ చేపించి కృషి చేసి దానివల్ల ఖాతాదారుల కుటుంబాలకు మేలే చేసే వారిమౌతాము అని చెప్పడం జరిగింది చనిపోయిన వ్యక్తి కి ఉన్న చిన్న పిల్లలను బ్యాంక్ అధికారులు బాగా చదువుకొని మంచి పొజిషన్ కి రావాలన్నారు. ఈ కార్యక్రమంలో బ్యాంక్ అధికారులు, సిరుర్ గ్రామ పెద్ద అయిన రాగాపురం అంజన్న పాల్గొన్నారు.



## కొనుగోలు కేంద్రాలను సద్వినియోగం చేసుకోవాలి

### ఏపీఎం ఆస కిషన్

**దౌల్తాబాద్ ఏప్రిల్ 3 (జనం సాక్షి)**

దౌల్తాబాద్ మండల పరిధిలో ముత్యంపేట, హైమద్ నగర్,ముబారస్ పూర్,మల్లేశం పల్లి, కోనాపూర్, మాచినపల్లి గ్రామాలలో గ్రామీణ అభివృద్ధి సంస్థ ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని ఏపీఎం ఆస కిషన్ ప్రారంభించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ప్రభుత్వం ఏర్పాటుచేసిన కొనుగోలు కేంద్రాలలో మాత్రమే రైతులు ధాన్యాన్ని అమ్ముకోవాలని సూచించారు. రాష్ట్ర ప్రభుత్వం వరికి ఏ గ్రేడ్ మద్దతు ధర 2203 రూపాయలు, బి గ్రేడ్ 2183 రూపాయలు ప్రకటించిందన్నారు. రైతులకు ఎలాంటి ఇబ్బందులు తలెత్తకుండా మండల వ్యాప్తంగా ధాన్యం కొనుగోలు కేంద్రాలను ఏర్పాటు చేయడం జరుగుతుందన్నారు.రైతులందరు ముందుగా ఆధార్ కార్డు, పట్టాదారు పాస్ బుక్, బ్యాంక్ అకౌంట్ జిరాక్స్ లను ధాన్యం కేంద్రాల వద్ద ఇవ్వాలని తెలిపారు. కొనుగోలు కేంద్రాల వద్ద ఎలాంటి ఇబ్బందులు తలెత్తకుండా తగిన జాగ్రత్తలు తీసుకుంటామని అన్నారు. ఈ కార్యక్రమంలో ఐసిడిఎస్ సూపర్వైజర్ గిరిజ,ఏఈఓ సంతోష్, సిసి లు రాజేష్, వైకుంఠం, సునీత, సిఏలు పవనిత, కవిత, అనిత, శ్రీనివాస్, పలు గ్రామాల పంచాయతీ కార్యదర్శులు, తదితరులు పాల్గొన్నారు.

## ఎన్ఎస్ఎస్ ఆధ్వర్యంలో అంబలి, చలివేంద్రంను ప్రారంభించిన ప్రిన్సిపాల్ డాక్టర్ శ్రీనివాస్

**వనపర్తి బ్యూరో ఏప్రిల్03 (జనంసాక్షి)**

వనపర్తి ప్రభుత్వ డిగ్రీ కళాశాల కో ఎడ్యుకేషన్ ఎన్ఎస్ఎస్ ఆధ్వర్యంలో డిగ్రీ కళాశాల బస్ స్టాప్ ప్రభుత్వ ప్రసూతి వైద్యశాల దగ్గర వారం రోజుల పాటు ఏర్పాటు చేసిన,అంబలి చలివేంద్రంను కళాశాల ప్రిన్సిపల్ డాక్టర్ ఎన్. శ్రీనివాస్ లాంచనంగా ప్రారంభించారు. కళాశాల ప్రిన్సిపల్ మాట్లాడుతూ ఎన్ఎస్ఎస్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేయడం ఒక వినూత్న ఆలోచన అని కళాశాలకు విద్యార్థులు ఒక నూతన నాంది పలికారని హర్షం వ్యక్తం చేశారు. డిగ్రీ కళాశాల బస్ స్టాప్ కు మాత శిశు ఆరోగ్య కేంద్రం కు సమీపంలో దీన్ని ఏర్పాటు చేయడం శుభ పరిణామం అన్నారు. ఎండ తీవ్రత అధికంగా ఉన్న ఈ తరుణంలో ప్రభుత్వ ప్రసూతి హాస్పిటల్ కి వచ్చే ప్రజలకు, పేషెంట్లకు కళాశాల విద్యార్థిని, విద్యార్థులకు ప్రతి ఒక్కరికి అందుబాటులో ఉంటుందని ప్రజలందరూ సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో ప్రోగ్రాం ఆఫీసర్స్



రఘునందన్, ధామ్ సింగ్, రామకృష్ణమూర్తి, యాదగిరి గౌడ్ మరియు లెక్చరర్స్ సురేందర్ రెడ్డి, రామ ఒబులేసు, మల్లికార్జున్, విద్యార్థులు, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.



## ఈనెల 17న సీతారామచంద్రస్వామి కళ్యాణోత్సవం నిర్ణయం

**తూప్రాన్ ఏప్రిల్ 3(జనం సాక్షి):**

ఈనెల 17న తూప్రాన్ శివర్ల గల సీతారామచంద్రస్వామి కళ్యాణోత్సవం ఘనంగా నిర్వహించనున్నట్లు తూప్రా మున్సిపల్ చైర్మన్ మామిళ్ల జ్యోతి కృష్ణ తెలిపారు అన్ని కుల సంఘాలతో రామాలయం వద్ద నిర్వహించిన సమావేశంలో నిర్ణయించినట్లు తెలిపారు సీతా రామచంద్ర స్వామిల తిరు కళ్యాణం కోసం బుధ వారం ఉదయం తూప్రాన్ మున్సిపల్ చైర్మన్ మామిండ్ల జ్యోతీ కృష్ణ అధ్వర్యంలో సన్నాహక సమావేశం నిర్వహించి 2024 సంవత్సరానికి గాను నూతన కమిటీ ఏర్పాటు చేసినట్లు తెలిపారు కళ్యాణోత్సవానికి ముత్యాల తలంబ్రాలు పట్టువస్త్రాలు చైర్మన్ మామిండ్ల జ్యోతీ కృష్ణ దంపతులు సమర్పించనున్నారు. కల్యాణోత్సవం సందర్భంగా అన్న దానం తూప్రాన్ పట్టణ ఆర్యవైశ్య సంఘం అద్వర్యంలో నిర్వహించడానికి నిర్ణయించారు. డెకరేషన్‌ను ముత్యాల పందిరి వేయించడానికి గడప దేవేందర్ చందాయిపేట మాజీ సర్పంచ్ బుడ్డ స్వర్ణలత భాగ్యరాజు సాయంత్రం భక్తుల కోసం కచేరి ఆర్కెస్ట్రా ను కౌన్సిలర్ జమాల్ పూర్ నర్సోజిలు ఏర్పాటు చేయనున్నట్లు తెలిపారు. ఈ సమావేశంలో, కౌన్సిలర్‌లు కోడిప్యాక నారాయణ గుప్త, రాముని గారి శ్రీశైలంగౌడ్, పల్లెర్ల రవీందర్ గుప్త, నర్సోజీ, ఫ్యాక్స్ వైస్ చైర్మన్ కొక్కొండ దీపక్ రెడ్డి, పల్లెర్ల బాలేశ్ గుప్త, కోవూరు శ్రీనివాస్ గుప్తలతోపాటు అన్ని కుల సంఘాల నాయకులు ప్రజలు పాల్గొన్నారు.

## రఘునందన్ రావును గెలిపించండి మోడీని ప్రధానమంత్రి చేయండి

**తూప్రాన్ ఏప్రిల్ 3 (జనం సాక్షి):**

మెదక్ బిజెపి పార్లమెంట్ అభ్యర్థి రఘునందన్ రావును గెలిపించండి ప్రధానమంత్రిగా నరేంద్ర మోడీని ఆశీర్వదించాలని కోరుతూ.. తూప్రాన్ మున్సిపల్ బిజెపి అధ్యక్షులు జానకిరామ్ గౌడ్ ఆధ్వర్యంలో ఇంటింటి ప్రచారం నిర్వహించారు. తూప్రాన్ మున్సిపల్ కేంద్రంలో బిజెపి మున్సిపల్ శాఖ అధ్యక్షులు జానకిరామ్ గౌడ్ ఆధ్వర్యంలో బుధవారం బిజెపి మెదక్, ఎంపీ అభ్యర్థి రఘునందన్ రావు మెదక్ పార్లమెంటరీ ఎన్నికల్లో భారీ మెజార్టీతో గెలిపించాలని ఇంటింటికి వెళ్లి కరపత్రాలను పంచుతూ కమలం పువ్వు గుర్తుకే ఓటు వేయాలని కార్యకర్తలు ఓటర్లను అభ్య



ర్థించారు మళ్లీ భారత దేశంలో మోడీ ప్రధాని కావాలంటే ప్రతి ఒక్కరు కమలం గుర్తుకే ఓటు వేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో బిజెపి నాయకులు విట్టల్ మహేష్ గౌడ్, బద్రీనాథ్ నాగరాజు, మధుసూదన్, ప్రవీణ్ సాయి సురేష్ తదితరులు పాల్గొన్నారు.



## వరి ధాన్యం కొనుగోలు కేంద్రాలు ప్రారంభం

**కోహెడ ఏప్రిల్ 04:జనం సాక్షి:**

మండలం లోని వివిధ గ్రామాలలో బుధవారం ఐకేపీ ఆధ్వర్యంలో వరి ధాన్యం కొనుగోలు కేంద్రాలను ఆయా గ్రామాల ప్రత్యేక అధికారులు ప్రారంభించారు. మండలంలోని శనిగరం గ్రామంలో స్పెషల్ ఆఫీసర్ డిఆర్డిఏ, అదనపు డి ఆర్ డి ఓ మధుసూదన్, గుండారెడ్డిపల్లి గ్రామంలో డిపిఎం విద్యాసాగర్, మైసంపల్లి గ్రామంలో ఏ పి ఎం తిరుపతి వివిధ గ్రామాలలో ఆయా గ్రామాల గ్రామ సంఘాల అధ్యక్షులు, సీసీలు పాల్గొని వరి ధాన్యం కొనుగోలు కేంద్రాలు ప్రారంభించారు.



## నూతన వధూవరులను ఆశీర్వదించిన బిఆర్ఎస్ సీనియర్ నాయకులు కొక్కుల సురేష్

**కోహెడ ఏప్రిల్ 03:జనం సాక్షి :**

మండలంలోని బస్వాపూర్ గ్రామానికి చెందిన మంద రాజేశ్వరి-లింగయ్యల కుమార్తె వివాహానికి హాజరై నూతన వధూవరులను ఆశీర్వదించిన బిఆర్ఎస్ పార్టీ సీనియర్ నాయకులు కొక్కుల సురేష్ వారి వెంట సీనియర్ నాయకుడు గంప చిన్న ఐలయ్య,బస్వాపూర్ మాజీ గ్రామ శాఖ అధ్యక్షులు ఎండీ ఇక్బాల్, బిఆర్ఎస్ కార్యకర్తలు తాటిపాముల శ్రీనివాస్ గౌడ్, నందిని, తుపాకుల సాగర్ జ్యోతి ఆంజనేయులు, ద్యావరా శ్రీనివాస్ ,మాంకాల రమేష్ తదితరులు పాల్గొన్నారు.



## దొడ్డి కొమరయ్య జయంతి వేడుకలు

**నారాయణపేట జిల్లా బ్యూరో (జనం సాక్షి):**

దొడ్డి కొమురయ్య జయంతి వేడుకలు ఘనంగా నిర్వహించారు జిల్లా బిసి సంక్షేమ అభివృద్ధి కార్యాలయంలో బుధవారం దొడ్డి కొమరయ్య చిత్రపటానికి పూలమాలవేసి జ్యోతి ప్రజ్వలనను వెలిగించడం జరిగిందన్నారు. అనంతరం వారు మాట్లాడుతూ తెలంగాణ పోరాటంలో తొలి అమరుడైన దొడ్డి కొమరయ్య, నిరంకుశ పాలన నుండి స్వేచ్ఛ వాయువులు పిలిచేందుకు చేసిన ఉద్యమ స్ఫూర్తిని వారి త్యాగాన్ని కొనియాడారు. ఈ కార్యక్రమములో జిల్లా బిసి అభివృద్ధి అధికారి కృష్ణమాచారి, సివిల్ సప్లై అధికారి సుదర్శన్, ఇడిఎస్సి కార్పొరేషన్ హరినాథ్ రెడ్డి మరియు కార్యాలయ సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.

# కొండాపూర్ పరిశ్రమల మండలి సమస్యలు పరిష్కరిస్తా

**తూప్రాన్ ఏప్రిల్ 3(జనం సాక్షి) :**

మనోహరాబాద్ మండలం కొండాపూర్ గ్రామ శివారులో గల కొండాపూర్ పరిశ్రమల మండలిలో పరిశ్రమల యజమానులకు ఉన్న సమస్యలను త్వరితగతిన పరిష్కరిస్తానని టీఎస్ఐఐసి మేనేజింగ్ డైరెక్టర్ విష్ణువర్ధన్ రెడ్డి తెలిపారు. కొండాపూర్ పారిశ్రామికవేత్తలతో నిర్వహించిన సమావేశానికి టీఎస్ఐఐసి సిఇ శ్యామ్సుందర్ జోనల్ మేనేజర్ మాధవిలతో పరిశ్రమల మండలిని సందర్శించారు పరిశ్రమలు యజమానుల నుండి ఏఏ సమస్యలు ఉన్నాయి వారిని అడిగి తెలుసుకుని కొన్ని సమస్యలను అక్కడికక్కడే పరిష్కారం చూపారు. అనంతరం ఆయన మాట్లాడుతూ ఆరు నెలలలో విద్యుత్ సబ్స్టేషన్ ఏర్పాటు చేయడంతో పాటు అన్ని పరిశ్రమలకు కనెక్షన్లు ఇస్తామని చెప్పారు పరిశ్రమల అర్హత మేరకు ఈవోటి ఒక సంవత్సరం వరకు పొడిగిస్తానని ఆయన ఈ సందర్భంగా హామీ ఇచ్చారు. పరిశ్రమల మండలిలో మౌలిక వసతులు ఎక్కువ భాగం పూర్తయ్యాయని మిగిలిన వసతులను త్వరితంగా పూర్తి చేస్తామని ఆయన చెప్పారు పరిశ్రమ లు నిర్మించినవారు. ప్రారంభించడానికి అవసరమ య్యే అన్ని వసతులను సౌకర్యాలను త్వరలోనే పూర్తి చేస్తానని ఆయన తెలిపారు. నిర్మాణం పూర్తయిన పరిశ్రమలు వారు తమ ఉత్పత్తులను ప్రారంభించవచ్చని ఆయన సూచించారు. దీర్ఘకాలంగా ఉన్న సమస్యలను త్వరిత గతిన పూర్తి చేసేటట్లు కృషి చేస్తానని ఈ సందర్భంగా పరిశ్రమల యజమానులకు ఆయన హామీ ఇచ్చారు. పరిశ్రమల మండలిలో అండర్ గ్రౌండ్ డ్రైనేజీ మరియు పరిశ్రమలకు ఇవ్వాలని పరిశ్రమల మండలి సెక్రటరీ సుబ్రహ్మణ్యం కోరారు. కొండాపూర్ పరిశ్రమల మండలి సమస్యలను పరిష్కరించిన టీఎస్ఐసి ఎండి విష్ణువర్ధన్ రెడ్డి సీఈ శ్యాంసుందర్ జోనల్



మేనేజర్ మాధవిలకు కొండాపూర్ పరిశ్రమల మండలి ప్రధాన కార్యదర్శి సుబ్రహ్మణ్యం కృతజ్ఞతలు తెలుపుతూ వారిని శాలువా మెమెంటులతో సన్మానించారు. ఈ కార్యక్రమంలో ఐల కమిషనర్ తుల్జా నాయక్ వీరస్వామి, కొండాపూర్ పరిశ్రమల మండలి ప్రధాన కార్యదర్శి సుబ్రహ్మణ్యం, ఉపాధ్యక్షులు శ్రీకాంత్ జాన్, సెక్రటరీ సాంబశివరావు, కోశాధికారి అశోక్ కుమార్, సభ్యులు సత్యనారాయణ, నవనీత్ కుమార్, జైన్ సునీల్, పాపిరెడ్డి, పరిశ్రమల యజమానులు పాల్గొన్నారు

# నకిలీ విత్తనాలు అమ్మితే కఠిన చర్యలు

### జిల్లా వ్యవసాయ అధికారి శివ ప్రసాద్

**దౌల్తాబాద్ ఏప్రిల్ 3(జనం సాక్షి )**

దౌల్తాబాద్ మండల కేంద్రంలో జిల్లా వ్యవసాయ అధికారి శివప్రసాద్ విత్తన దుకాణాలను ఆకస్మిక తనిఖీ చేశారు.ఈ సందర్భంగా మాట్లాడుతూ డీలర్లు తప్పనిసరిగా స్టాక్ రిజిస్టర్లు, ధరల పట్టిక, బిల్ బుక్కులు తప్పని సరిగా సక్రమంగా నిర్వహించాలని తెలిపారు. విగ్నేశ్వర ఫర్టిలైజర్, శ్రీ సాయి ఫర్టిలైజర్ ,మన గ్రోమోర్ సెంటర్, దుకాణాలను తనిఖీ చేశారు. రైతులకు నాణ్యమైన విత్తనాలు, ఎరువులు సక్రమంగా అందజేయాలని సూచించారు. కాలం చెల్లిన విత్తనాలు అమ్మ రాదని తెలిపారు. డీలర్లు అందరూ చట్టప్రకారం నడుచుకోవాలని లేనిచో కఠినమైన చర్యలకు గురైతారని తెలిపారు. ప్రస్తుతం వరిలో గింజ పాలు తాగుతున్న దశ ఉన్నందున కంకినల్లి ద్వారా పొల్లు రాకుండా యాజమాన్యం చేపట్టాలని తెలిపారు. అలాగే వరిలో మెడ వేపు తెగులుకు ట్రై సైక్లో జోల్ మందును 120 గ్రాములు ఎకరానికి వరి పంటపై పిచికారి చేసుకొని నివారించుకోవాలని తెలిపారు. ఆయిల్ ఫామ్ తోటలకు నీటి యాజమాన్యం తప్పనిసరిగా చేపట్టాలని



సూచించారు .నీటి ఎద్దడికి గురికాకుండా నీటిని అందించాలని తెలిపారు.నీటి నిర్వహణ చాలా ముఖ్యం అని తెలిపారు. ఆయిల్ ఫామ్ మొక్క ప్రతిరోజు 200 లీ. నీటిని తీసుకుంటుంది. కావున నీటిని తప్పనిసరిగా అందించాలి అని సూచించారు. ఈ కార్యక్రమంలో జిల్లా వ్యవసాయ అధికారి శివప్రసాద్, మండల వ్యవసాయ అధికారి గోవిందరాజులు తదితరులు పాల్గొన్నారు.

## నేడు యాసంగి వరి ధాన్యం కొనుగోలు కేంద్రాలు ప్రారంభం

**ఏపిఎం బుచ్చయ్య**

వీపనగండ్ల, ఏప్రిల్ 3 (జనం సాక్షి)



వీపనగండ్ల మండల పరిధిలోని వివిధ గ్రామాలలో వనపర్తి జిల్లా కలెక్టర్ తేజస్ నందు లాల్ పవర్ ఆదేశాల మేరకు నేడు యాసంగి వరి ధాన్యం కొనుగోలు కేంద్రాలు ప్రారంభిస్తున్నామని ఏపిఎం బుచ్చయ్య తెలియజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. నేడు పుల్గర్ చర్ల, కల్వరాల, గోపల్ దీన్నే, రంగవరం మరియు గోవర్ధనగిరి గ్రామాలలో వరి ధాన్యం కొనుగోలు కేంద్రాలను ప్రారంభిస్తున్నట్లు తెలిపారు. మిగతా గ్రామాలలో కేంద్రాలను వెంటనే ప్రారంభిస్తామని తెలిపారు. రైతులు పండించిన యాసంగి వరి ధాన్యాన్ని ప్రభుత్వమే కొనుగోలు చేస్తుందని, రైతులు దళారులను నమ్మి మోసపోవద్దని రైతులకు సలహా ఇచ్చారు. అదేవిధంగా ఎండల తీవ్రత ఎక్కువగా ఉన్నందువలన వరి ధాన్యం కొనుగోలు కేంద్రాల దగ్గర రైతులకు, హమాలీలకు ఇబ్బంది కలగకుండా మంచినీళ్ల ఏర్పాటు చేసుకోవాలని మహిళా సంఘాల సభ్యులకు మరియు సొసైటీ సభ్యులకు తెలియజేశారు.

## బిఆర్ఎస్‌కు బిగ్ షాక్ కాంగ్రెస్ పార్టీలో భారీగా చేరికలు

**కృష్ణ ఏప్రిల్ 03 (జనం సాక్షి)**



మండలం హిందూపురం గ్రామ శివారులో బసవేశ్వర కళ్యాణ మంటపంలో కాంగ్రెస్ పార్టీ సమన్వయ సమావేశంలో బీఆర్ఎస్ నేతలు భారీ సంఖ్యలో కాంగ్రెస్‌లో చేరి ఆ పార్టీకి బిగ్ షాకిచ్చారు. క్రిష్ణ మండల ఎంపీపీ పూర్ణిమ పాటిల్, మండల బీఆర్ఎస్ అధ్యక్షులు విజయప్ప గౌడ, చేగుంట ఎంపిటిసి శారద నాగప్ప, కృష్ణ మాజీ సర్పంచ్ మహదేవ్, రాధా మరియు ఇతర గ్రామాలకు చెందిన నేతలు, కార్యకర్తలు బీఆర్ఎస్ పార్టీ నుండి కాంగ్రెస్‌లో చేరారు. పార్టీలో చేరిన వారికి మహబూబ్ నగర్ కాంగ్రెస్ పార్టీ ఎంపీ అభ్యర్థి వంశీ చంద్ రెడ్డి, మక్తల్ ఎమ్మెల్యే వాకిటి శ్రీహరి, శాలువా,కండువాలు కప్పి పార్టీలో చేర్చుకున్నారు. ఈ సందర్భంలో వారు మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్రాన్ని ఇచ్చిన పార్టీ కాంగ్రెస్సేనని ఆ పార్టీకి మద్దతునిచ్చి మండల అభివృద్ధి కొరకు ఈ నిర్ణయాన్ని తీసుకున్నట్లు తెలిపారు. అదే సందర్భంలో ఎంపీ అభ్యర్థి వంశీ చంద్ రెడ్డి మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్రం అభివృద్ధి చెందాలంటే కాంగ్రెస్ పార్టీకి అధిక ఎంపీ సీట్లను గెలిపించాలని రాష్ట్రాన్ని అన్ని విధాలుగా అభివృద్ధి చేసుకోవాలని పిలుపునిచ్చారు మరియు మహబూబ్నగర్ ను తెలంగాణలోని ఎడ్యుకేషన్ హబ్‌గా తీర్చిదిద్దుతానని అన్నారు.రాష్ట్రంలో అనేక సంక్షేమ పథకాలు అమలు చేస్తున్నామని అన్నారు. మహిళలకు ఆర్టీసీ బస్సులో ఉచిత ప్రయా ణం రాజీవ్ ఆరోగ్యశ్రీ పథకం పది లక్షలకు పెంపు 500 రూపాయలు కే గ్యాస్ సిలిండర్ 200 యూనిట్ యూనిట్ల వరకు ఉచిత కరెంటు అందిస్తా మని చెప్పారు. రాబోయే పార్లమెంట్ ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ అభ్యర్థిని వంశీ చందర్ రెడ్డిని భారీ మెజార్టీతో గెలిపించాలని కోరారు.వాకిటి శ్రీహరి మండ లలోని కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలంతా సైనికుల్లాగా పనిచేసి మహబూబ్నగర్ ఎంపీ సీట్లు అధిక మెజారిటీతో గెలుపొందించుకోవాలని తెలిపారు.

# కురుమ, యాదవులను ఆదుకొంటాం

**మొదటి పేజీ తరువాయి..**

గత ప్రభుత్వం యాదవుల బాగుకోసం ఆలోచించలేదని, కేవలం యాదవులను నాటి ముఖ్యమంత్రి కేసీఆర్ ఓటు బ్యాంకుగా వాడుకున్నారని ఆయన మండిపడ్డారు. గతంలో గొర్రెల కోసం కట్టిన డిడిలను తిరిగి ఇప్పించేందుకు ముఖ్యమంత్రిని ఒప్పించే ప్రయత్నం చేశామని, రెండు మూడు రోజుల్లో మీకు బ్యాంకు ఖాతాలో డబ్బులు జమ అవుతాయని , బ్యాంకు అధికారులు మీ ఖాతాలను క్షుణ్ణంగా పరిశీలించి మీమీ ఖాతా లలో డబ్బు జమ చేయడం జరుగుతుందన్నారు. ప్రత్యేక ప్రణాళికతో యాదవుల అభ్యున్నతి కోసం కాంగ్రెస్ ప్రభుత్వం పార్లమెంట్ ఎన్నికల తర్వాత ప్రత్యేక ప్రణాళిక సిద్ధం చేయబోతుందని ఆయన హామీ ఇచ్చారు. మన తాతలు, తండ్రులు మనం గొర్రెల కాపరులుగా ఉన్నాం, కానీ, మన పిల్లలు భవిష్యత్తులో ఉన్నత విద్య అభ్యసించి ఉన్నత పదవులను సాధించేందుకు అవసరమైన విధంగా విద్యాసంస్థలు, స్కిల్ డెవలప్మెంట్ సెంటర్లు, నీటి ప్రాజెక్టులు నిర్మాణం చేసుకోబోతున్నామని ఆయన అన్నారు. రాబోయే పార్లమెంట్ ఎన్నికల్లో మన మహబూబ్ నగర్ ఎంపి అభ్యర్థి వంశీచంద్ రెడ్డి ని అత్యధిక మెజారిటీతో గెలిపించి ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి కి బహుమతి గా ఇవ్వాలని ఆయన కోరారు . వంశీచంద్ రెడ్డి కి దేశంలోని పెద్దలతో మంచి పరిచయాలు ఉన్నాయనీ, ఆ పరిచయాలతో అధిక నిధులు తెచ్చుకుని జిల్లాను అభివృద్ధి చేసుకోవచ్చాయన్నారు. అందుకే వెనుక బడిన ప్రాంతమైన కొడంగల్ లో 3 వేల కోట్ల పైచిలుకు నిధులతో మెడికల్, ఇంజనీరింగ్, అగ్రికల్చర్ డిగ్రీ కళాశాల ఏర్పాటుకు ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి శంకుస్థాపన చేశారని ఆయన గుర్తు చేశారు. కాంగ్రెస్ పార్టీ మన అభివృద్ధికి కృషి చేస్తుందని అందుకే మనమందరం కాంగ్రెస్ పార్టీకి అండగా నిలవాలని ఆయన చెప్పారు. ఈ కార్యక్రమంలో సిడబ్ల్యుసి ప్రత్యేక ఆహ్వానితులు, మహబూబ్ నగర్ ఎం పి అభ్యర్థి డాక్టర్ చల్లా వంశీచంద్ రెడ్డి , మున్సిపల్ చైర్మన్ ఆనంద్ గౌడ్, టిపిసిసి ప్రధాన కార్యదర్శి వినోద్ కుమార్, కాంగ్రెస్ పార్టీ నాయకులు ఎన్ పి వెంకటేష్, మారేపల్లి సురేందర్ రెడ్డి, డిసిసి ప్రధాన కార్యదర్శి సిరాజ్ ఖాద్రీ, డిసిసి కార్యదర్శి కృష్ణయ్య యాదవ్, యాదవ సంఘం సభ్యులు రాములు యాదవ్, రమేష్ యాదవ్, శ్రీనివాస్, గోవింద్ యాదవ్, యాదయ్య యాదవ్, వెంకటేష్ యాదవ్, బాలమణి, పాపారాయుడు పాల్గొన్నారు.

## పార్లమెంట్ ఎన్నికలు ప్రశాంతంగా జరిగేలా అన్ని భద్రత చర్యలు చేపట్టాలి

**పార్లమెంట్ నియోజకవర్గం పోలీసు మోడల్ అధికారి, జిల్లా ఎస్పీ హర్షవర్ధన్**

**మహబూబ్ నగర్ బ్యూరో (జనం సాక్షి)**



మహబూబ్ నగర్ పార్లమెంట్ నియోజకవర్గం పరిధిలోని పోలీస్ అధికారులు అందరు ఎన్నికలు సజావుగా సాగేందుకు సమిష్టి కృషితో ముందుకెళ్లాలని, జిల్లా సరిహద్దుల వద్ద పటిష్టమైన భద్రత చర్యలు చేపట్టాలని మహబూబ్ నగర్ పార్లమెంట్ నియోజకవర్గం పోలీసు మోడల్ అధికారి, జిల్లా ఎస్పీ హర్షవర్ధన్ సూచించారు . పార్లమెంట్ ఎన్నికల నేపథ్యంలో మహబూబ్ నగర్లోని జిల్లా పోలీసు ప్రధాన కార్యాలయంలో బుధవారం పార్లమెంట్ నియోజకవర్గం పరిధిలోని 7 అసెంబ్లీ నియోజకవర్గాల పోలీసు ఇంచార్జ్ అధికారులతో (డి.ఎస్.పి) సమన్వయ సమావేశం నిర్వహించి పలు సూచనలు చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ నియోజకవర్గాల సరిహద్దు ప్రాంతాల్లో తీసుకోవాల్సిన జాగ్రత్తలు మద్యం, నగదు, నియంత్రణ పై చేపట్టాల్సిన చర్యలపై, పోలీసు అధికారులు ప్రధానంగా అంతరాష్ట్ర, అంతర్ జిల్లా పోలీస్ ప్రవేశ, నిష్క్రమణ మార్గాలలో 24/7 చెక్ పోస్టులను ఏర్పాటు చేసి పకడ్బందీగా తనిఖీలు చేపట్టేలా పోలీసు అధికారులను ఆయన ఆదేశించారు . అధికారులు సమన్వయంతో ముందుకు వెళ్లాలని సూచించారు. నియోజకవర్గంలో పటిష్ట నిఘా పెట్టడంతో పాటు, ఎన్నికల నియమావళి పరిరక్షణే ధ్యేయంగా పోలీస్ అధికారులు సమన్వయంతో పనిచేసేందుకు అవసరమైన చర్యలు తీసుకోవాలని సూచించారు. గతంలో ఎన్నికల విధులకు ఆటంకం కలిగించిన నేరస్తులు, వివిధ సమస్యాత్మక ప్రాంతాలపై ప్రత్యేక నిఘా పెట్టాలని, సూచించారు. ఈ కార్యక్రమంలో అదనపు ఎస్పీ రాములు, మహబూబ్ నగర్ అసెంబ్లీ నియోజకవర్గం ఇన్చార్ డిఎస్పి వెంకటేశ్వర్లు, దేవరకద్ర అసెంబ్లీ నియోజకవర్గం ఇంచార్జి డిసిఆర్బి డిఎస్పి రమణారెడ్డి, జడ్చర్ల అసెంబ్లీ నియోజకవర్గం ఇన్చార్జి డిటిసి డిఎస్పి నర్సిములు, నారాయణపేట అసెంబ్లీ నియోజకవర్గం ఇన్చార్జి డిఎస్ పి లింగయ్య, అసెంబ్లీ నియోజకవర్గం ఇంచార్జ్ నారాయణపేట డిసిఆర్బి డి.ఎస్.పి మహేష్, షాద్ నగర్ అసెంబ్లీ నియోజకవర్గం ఇన్చార్జి షాద్నగర్ డిఎస్పి రంగస్వామి, పరిగి అసెంబ్లీ నియోజకవర్గం ఇన్చార్జ్ పరిగి డిఎస్పి కరుణాసాగర్ రెడ్డిలు పాల్గొన్నారు.

## పారదర్శకంగా మొదటి దశ ఈవిఎం, వివిప్యాట్ల ర్యాండమైజేషన్


**జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష**

**నారాయణపేట జిల్లా బ్యూరో (జనం సాక్షి):**

ఈవిఎం, వివిప్యాట్ ల మొదటి దశ ర్యాండమైజేషన్ ను పారదర్శకంగా నిర్వహించినట్లు జిల్లా ఎన్నికల అధికారి, జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష తెలిపారు. బుధవారం కలెక్టరేట్ వీడియో కాన్ఫరెన్స్ హాల్లో జిల్లా అదనపు కలెక్టర్లు మయాంక్ మిత్తల్, అశోక్ కుమార్, అర్డిఓ మధుసూధన్, సహాయ రిటర్నింగ్ అధికారులు, రాజకీయ పార్టీల ప్రతినిదుల సమక్షంలో ఈవీఎం, వివి ప్యాట్ ల మొదటి ర్యాండమైజేషన్ నిర్వహించారు. రానున్న లోక్ సభ ఎన్నికల దృష్ట్యా ఎలక్ట్రానిక్ ఓటింగ్ యంత్రాలు, వివిప్యాట్ లను జిల్లాలోని నారాయణపేట, మక్తల్ నియోజక వర్గాలకు కేటాయించినట్లు తెలిపారు. నారాయణపేట నియోజకవర్గానికి 337 బ్యాలెట్ యూనిట్లు, 337 కంట్రోల్ యూనిట్లు, 378 వివి ప్యాట్స్ ను కేటాయించడం జరిగిందని, అలాగే మక్తల్ నియోజకవర్గానికి 355 బ్యాలెట్ యూనిట్లు, 355 కంట్రోల్ యూనిట్లు, 397 వివి ప్యాట్లను కేటాయించడం జరిగిందని తెలిపారు. త్వరలో ఆయా నియోజకవర్గాలకు వీటిని పంపించడం జరుగుతుందని కలెక్టర్ తెలిపారు. రాజకీయ పార్టీల ప్రతినిధులకు, సహాయ రిటర్నింగ్ అధికారులు



ప్రతులను అందించడం జరుగుతుందని చెప్పారు. ఈ కార్యక్రమంలో సంబంధిత తహశీల్దార్లు, అన్ని రాజకీయ పార్టీల ప్రతినిధులు పాల్గొన్నారు.



## వాహన తనిఖీల్లో నగదు పట్టివేత

**మొత్తం 2,92,500/- రూ. జిల్లా గ్రివియస్ కమిటికు అప్పగింత**

**కృష్ణ ఏప్రిల్ 03 (జనం సాక్షి)**

పార్లమెంట్ కోడ్ అమల్లో ఉన్నందున మండలం పోలీస్ స్టేషన్ పరిధిలో కృష్ణ బ్రిడ్జి చెక్ పోస్ట్ దగ్గర పోలీసులు, కేంద్ర సాయుధ పోలీసు బలగాల (ఐటి బిపి) తనిఖీల్లో కర్ణాటక నుండి నారాయణపేట వస్తున్న ఆష్ఫక్ యుద్దీన్ అనే వ్యక్తి కారులో 2,92,500/- రూపాయలు ఉన్నందున వాటికి సరియైన పత్రాలు లేనందున పట్టుకొని అట్టి డబ్బులను జిల్లా గ్రివియస్ కమిటీకి అప్పగించినట్లు కృష్ణ ఎస్ఐ నవీద్ తెలిపారు. పార్లమెంట్ ఎన్నికల కోడ్ అమల్లో ఉన్నందున ప్రజలు ఎవరైనా, పార్లమెంట్ ఎన్నికల సమయంలో అక్రమంగా డబ్బు,మద్యం,బంగారం ఇతర విలువైన వస్తువులు,దానికి సంబంధించిన ఆధార పత్రాలు లేనియెడన, సీజ్ చెయడం జరుగుతుంది అని కృష్ణ ఎస్సై నవీద్ తెలిపారు. అక్రమ రవాణా చేయకుండా అప్రమత్తంగా ఉండాలని ప్రతి వాహనాన్ని క్షుణ్ణంగా తనిఖీ నిర్వహించాలని వాహన నంబర్లు రిజిస్టర్ లో,రాయాలని ఎస్సై తెలిపారు. 50 వేల రూపాయల కంటే ఎక్కువ డబ్బులను తీసుకు వెళ్లరాదని ఒకవేళ తీసుకువెళ్తే వాటికి సంబంధించిన రిసిప్టులను కలిగి ఉండాలని లేని ఏడల అట్టి డబ్బులను గ్రివియస్ కమిటీకి పంపించడం జరుగుతుందని ఎస్సై నవీద్ తెలిపారు. హెడ్ కానిస్టేబుల్ లక్ష్మీనారాయణ, (ఐటిబిపి) కేంద్ర సాయిధ బలగాలు, పాల్గొన్నారు.

## ఈవీఎం, వివి ప్యాడ్ యంత్రాల ర్యాండమైజేషన్ పూర్తి

**మొదటి పేజీ తరువాయి..**

జిల్లాలోని గద్వాల, అలంపూర్ నియోజకవర్గాలలో గల 594 పోలింగ్ కేంద్రాలకు ఆన్ లైన్ ద్వారా ఈవీఎంత్రాలను కేటాయించడం జరిగిందన్నారు. జిల్లాలో ఉన్న గద్వాల నియోజకవర్గం పరిధిలో 378 కంట్రోల్ యూనిట్లు, 378 బ్యాలెట్ యూనిట్లు, 424 వివి ప్యాట్లు కేటాయించగా, అలంపూర్ నియోజకవర్గానికి 363 కంట్రోల్ యూనిట్ లు,363 బ్యాలెట్ యూనిట్లు,407 వివి ప్యాట్ లను రాజకీయ పార్టీల ప్రతినిధుల సమక్షంలో ఆన్ లైన్ విధానం ద్వారా పారదర్శకంగా ర్యాండంబజేషన్ నిర్వహించి కేటాయించడం జరిగిందన్నారు. మొత్తం 741 సియు లు, 741 బియు లు, 831 వివి ప్యాట్ లు కేటాయించడం జరిగింది. జిల్లాలో ప్రస్తుతం 778 బ్యాలెట్ యూనిట్లు, 751 కంట్రోల్ యూనిట్లు, 882 వివి ప్యాట్ లు అందుబాటులో ఉన్నాయన్నారు. మొదటి ర్యాండమైజేషన్ కు సంబంధించిన హర్డ్ కాపీలు, సాఫ్ట్ కాపీలు రాజకీయ పార్టీల ప్రతినిధులకు అందించడం జరుగుతుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎన్నికల విభాగం పర్యవేక్షకులు నరేష్, గద్వాల తహసిల్దార్ వెంకటేశ్వర్లు, అలంపూర్ తహసిల్దార్ మంజుల వివిధ రాజకీయ పార్టీల ప్రతినిధులు తదితరులు పాల్గొన్నారు.

## పకడ్బందీగా వాహనాల తనిఖీ నిర్వహించాలి

**మొదటి పేజీ తరువాయి..**

ఈ సందర్భంగా డిఎస్పి మాట్లాడుతూ..లోక్సభ ఎన్నికల కోడ్ అమల్లో ఉన్నందున జిల్లాలోని చెక్ పోస్ట్ ల వద్ద పోలీసులు, కేంద్ర సాయుధ బలగాలు ఐటిబిపి అప్రమత్తంగా ఉంటూ ప్రతి వాహనాన్ని క్షుణ్ణంగా తనిఖీ నిర్వహించాలని డిఎస్పి తెలిపారు. చెక్ పోస్ట్లో వద్ద వాహనాలలో అక్రమంగా నగదు, మద్యం, ఇతర విలువైన బంగారు, ఎలక్ట్రానిక్ వస్తువులు రవాణా జరగకుండా పకడ్బందీగా తనిఖీలు నిర్వహించాలని పోలీసు అధికారులకు సూచించారు. అలాగే ఎన్నికల కోడ్ అమల్లో ఉన్నందున ప్రజలు ఎవరు 50వేల రూపాయల కంటే ఎక్కువ డబ్బులను తమ వెంట తీసుకువెళ్లరాదని ఒకవేళ డబ్బులను తీసుకువెళ్తే వాటికి సంబంధించిన పత్రాలను కలిగి ఉండాలని లేనియెడల వాటిని సీజ్ చేసి గ్రీవియస్ కమిటీకి పంపించడం జరుగుతుందని డిఎస్పి తెలిపారు. డిఎస్పి తో పాటు మరికల్ ఎస్సై మురళి, పోలీసులు, కేంద్ర సాయుధ పోలీసు బలగాలు తదితరులు పాల్గొన్నారు.

## అలసత్వం వద్దు బూత్ స్థాయిలో అందరూ పని చయాలి

**మొదటి పేజీ తరువాయి..**

బుధవారం మహబూబ్ నగర్ గ్రామీణ మండల పరిధిలోని కోడూరు గ్రామంలో జరిగిన శక్తి కేంద్ర ఇన్చార్జిల సమావేశంలో ఆయన పాల్గొని ప్రసంగించారు. ప్రతికర్యకర్త ఈ 45 రోజూ సమయం అత్యంత విలువైందిగా భావించి పార్టీ అభ్యర్థి గెలుపు కోసం పనిచేయాలన్నారు. ఈ నెల 6న పార్టీ ఆవిర్భావ దినోత్సవం సందర్భంగా ప్రతి పోలింగ్ కేంద్రం పరిధిలో పార్టీ జెండాను ఆవిష్కరించాలన్నారు. ప్రపంచ దేశాలు భారతదేశం వైపు చూస్తున్నాయని, దేశ ప్రజలంతా నరేంద్ర మోడీ వైపు చూస్తున్నారని, ప్రజలు బిజెపి కి ఓటు వేసేందుకు సిద్దంగా ఉన్నారని, మనం వారిని కలిసే ప్రయత్నం చేయాలని ఆయన సూచించారు. ఈ పార్లమెంట్ ఎన్నికల్లో మనం గెలవకపోతే స్థానిక ఎన్నికల్లో మన పార్టీకి ఓట్లు వేయడానికి, మన పార్టీ నుండి పోటీ చేసేందుకు ఎవరు ముందుకు రారని, నేను 30 ఏళ్ల నాయకుడిని, నేను 30 ఏళ్ల కార్యకర్తను అని చెప్పుకోవడానికి మాత్రమే తప్ప అధికారంలోకి రాలేమన్నారు . అందుకే ప్రతి కార్యకర్త ఒక సైనికులు వారి పనిచేసి బిజెపి అభ్యర్థిని గెలిపించేందుకు కంకణబద్ధులు కావాలని ఆయన పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో బిజెపి జిల్లా అధ్యక్షులు పి.శ్రీనివాస్ రెడ్డి, జిల్లా కోశాధికారి మండల ఇన్చార్జి ఎస్ పాండు రంగారెడ్డి, అసెంబ్లీ కన్వీనర్ అచుగట్ల అంజయ్య ,అసెంబ్లీ సహకార పోతుల రాజేందర్ రెడ్డి మండల అధ్యక్షులు ,కోడూరు ఎంపిటిసి రాజు గౌడ్ ,జిల్లా మీడియా సెల్ కన్వీనర్, కె.సతీష్ కుమార్, ముత్యాల తిరుపతి రెడ్డి ,18 వార్డు కౌన్సిలర్ కిషోర్, బొంగు గంగన్న, మహేష్ గౌడ్, శశిధర్ రెడ్డి, లక్ష్మయ్య, మల్లేష్, హనుమంతు తదితరులు పాల్గొన్నారు.



## ప్రజల భద్రత కొరకు పోలీస్ కవాతు
## ఎస్సై కుర్మయ్య

**మక్తల్ ఏప్రిల్ 03 (జనంసాక్షి)**

పార్లమెంట్ ఎన్నికలలో ఏలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా ప్రజల భద్రతపై, భరోసా కల్పించడానికి కేంద్ర సాయుధ బలగాలచే కవాతు నిర్వహించడం జరిగిందని ఎస్ఐ కురుమయ్య తెలిపారు. నర్వ మండలంలోని సమస్యత్మక గ్రామాలైన పెద్ద కడుమూర్, కల్వాల్, శ్రీపూర్ గ్రామాలలో బుధవారం సాయంత్రం కేంద్రం సాయుధ పోలీసు బలగాలచే ఫ్లాగ్ మార్చ్ నిర్వహించారు. ఈ సందర్భంగా ఎస్సై కుర్మయ్య మాట్లాడుతూ లోక్ సభ ఎన్నికలలో సమస్యాత్మక గ్రామాలలో ఏలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా ప్రజల భద్రతకు భరోసా కల్పించడానికి కేంద్ర బలగాలచే కవాతు నిర్వహించడం జరిగిందని తెలిపారు. ఎన్నికల సమయంలో లోకల్ పోలీసులతోపాటు కేంద్ర సాయుధ పోలీస్ బలగాలు విధులు నిర్వర్తిస్తారని ఎస్సై తెలిపారు. ఈ కార్యక్రమంలో కేంద్ర సాయుధ బలగాలు, నర్వ పోలీసులు తదితరులు పాల్గొన్నారు.



## విద్యార్థులు ఉపాధ్యాయులైన వేళ

**నారాయణపేట మండలం (జనం సాక్షి):**

పట్టణంలోని శ్రీ హంసవాహిని ఉన్నత పాఠశాలలో బుధవారం విద్యార్థులే ఉపాధ్యాయులై స్వపరిపాలన దినోత్సవ వేడుకలు ఘనంగా నిర్వహించారు. కలెక్టర్‌గా జ్యోతి, డీఈఓగా రమేష్, ప్రధానోపాధ్యాయులుగా ఉదయ్ కుమార్‌లు వ్యవహరించగా 21మంది చిన్నారులు టీచర్లుగా విధులు నిర్వర్తించారు. టిఎల్ఎం ఉపయోగించి చక్కటి విద్యాబోధన చేపట్టారు. అనంతరం ఉపాద్యాయులు అయిన చిన్నారులకు జ్ఞాపిక, బహుమతులు అందించారు. కార్యక్రమంలో హెచ్ఎం రాజేష్ కుమార్, కమిటీ సభ్యులు సంతోష్ కుమార్, సుజాత, ఉపాద్యాయులు ఆనంద్, ఉదయ్, ప్రియాంక, సంగీత, విజయ, సౌజన్య, అమల, శిరీష, రేవతి పాల్గొన్నారు.



## ఆడబిడ్డ పెండ్లికి ఆర్థిక సాయం
## అందించిన అభిమన్యు రెడ్డి

**మహబూబ్ నగర్ బ్యూరో (జనం సాక్షి)**

మహబూబ్ నగర్ జిల్లా జడ్చర్ల నియోజకవర్గం రాజాపూర్ మండలంలోని దొండ్లపల్లి గ్రామానికి చెందిన ములమర్త వెంకటేష్ కూతురు స్వాతి వివాహానికి బుధవారం బిఆర్ఎస్ యువనేత, చింపోడు అభిమన్యు రెడ్డి 10 వేల రూపాయల ఆర్థిక సహాయం అందించారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ లక్ష్మీదేవి రంజిత్ గౌడ్, గ్రామస్తులు శశిధర్, మూలమర్త రాము, నెల్లి రామస్వామి, బిఆర్ఎస్ పార్టీ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# పాఠశాలకు వాటర్ ఫిల్టర్‌ను బహుకరించిన
# దేవరకద్ర శిక్షణ ఫౌండేషన్ బ్లాక్ ప్రేరక్ జగ్గప్ప

**మహబూబ్ నగర్ బ్యూరో (జనం సాక్షి)**

వేసవి దృష్ట్యా విద్యార్థులకు సురక్షితమైన తాగునీరు అందించేందుకు శిక్షణ ఫౌండేషన్ ఆధ్వర్యంలో దేవరకద్ర మండలం లక్ష్మీ పల్లి ప్రాథమిక పాఠశాలకు వాటర్ ఫిల్టర్ ను బుధవారం శిక్షణ ఫౌండేషన్ దేవరకద్ర బ్లాక్ ప్రేరక్ జగ్గప్ప తన చేతుల మీదుగా ఉపాధ్యాయులకు, విద్యార్థులకు వాటర్ ఫిల్టర్ ను అందజేశారు. ఈ సందర్భంగా నిర్వహించిన సభలో జగ్గప్ప మాట్లాడుతూ ప్రభుత్వ పాఠశాలల్లో చదువుతున్న విద్యార్థుల్లో విద్యాభివృద్ధిని పెంచేందుకు ఇ.ఎస్.రామ్మూర్తి నేతృత్వంలో శిక్షణ ఫౌండేషన్ నిరంతరం పనిచేస్తుందని అన్నారు. ప్రేరణ, ఎఫ్ ఎల్ ఎన్ కార్యక్రమాల ద్వారా 1 నుంచి 8వ తరగతి విద్యార్థుల్లో తెలుగు, ఇంగ్లీషు, గణితంలో కనీస సామర్థ్యాలు సాధించేందుకు నిరంతరం కృషి చేస్తున్నట్లు ఆయన తెలిపారు. శిక్షణ ఫౌండేషన్ ద్వారా ప్రతి విద్యార్థికి మొదటి స్థాయిలో మూడు, రెండవ స్థాయిలో మూడు అభ్యసన సాధన పుస్తకాలు పూర్తి చేయడంలో మెరుగైన ఫలితాలు సాధించిన లక్ష్మీ పల్లి ప్రాథమిక పాఠశాల కు వాటర్ ఫిల్టర్ ను బహుమానంగా అందజేసినట్లు జగ్గప్ప తెలిపారు. ప్రభుత్వ పాఠశాలలో చదువుతున్న విద్యార్థులకు శిక్షణ ఫౌండేషన్ చేయూత నివ్వడం అభినంద నీయమని పాఠశాల ఉపాద్యాయులు అశ్విని చంద్రశేఖర్ అన్నారు. పాఠశాల హెచ్ఎం జి.వెంకటేశ్వర్లుతో కలిసి శిక్షణ



ఫౌండేషన్ బ్లాక్ ప్రేరక్ జగ్గప్పను శాలువాతో ఘనంగా సత్కరించారు. ఈ కార్యక్రమంలో ఉన్నత పాఠశాల ఇంచార్జీ హెచ్ ఎం అస్రఖాద్రి, బాసిద్, ఎస్.కల్పన, విద్యా వాలంటీర్ వెంకట్రాములు తదితరులు పాల్గొన్నారు.

## ఆల్ ఇండియా ట్రేడ్ యూనియన్ ఆవిర్భావ దినోత్సవ జెండా ఆవిష్కరణ

**మల్దకల్ ఏప్రిల్ 3 (జనం సాక్షి)**

మండల కేంద్రంలో బుధవారం 327 యూనియన్ స్టేట్ ఆర్గనైజింగ్ సెక్రెటరీ బి.వెంకట్రాములు ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన 327 (ఐఎన్‌టియుసి) ఆవిర్భావ దినోత్సవం సందర్భంగా 327 జెండావిష్కరణ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా రాష్ట్ర జనరల్ సెక్రటరీ శ్రీధర్,రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ ప్రభాకర్ గౌడ్, స్టేట్ సెక్రెటరీ భూపాల్ రెడ్డి ముఖ్య అతిథులుగా హాజరై ఘనంగా 327 యూనియన్‌కి సంబంధించి జెండావిష్కరణ చేశారు. ఈ కార్యక్రమంలో యూనియన్‌కి సంబంధించి ఉద్యోగస్తుల సమస్యలను నాయకుల దృష్టికి తీసుకొచ్చిన సమయంలో వెనువెంటనే పరిష్కరించటానికి అన్ని విధాలా కృషిచేస్తున్న నాయకుల పనితీరుని బట్టి 327 యూనియన్ పట్ల ఆకర్షితులై 14 మంది ఉద్యోగస్తులు యూనియన్‌లో చేరారు. ఈ సందర్భంగా 327 ఐ.ఎన్.టి.యు.సి యూనియన్ చేరిన ప్రతి ఒక్క ఉద్యోగస్తుల సమస్యలను కుటుంబ సమస్యలుగా భావించి పరిష్కరించడమే యూనియన్ లక్ష్యం అని అన్నారు.యూనియన్ బలోపేతం కై ప్రతి ఒక్కరు కృషి చేయాలని ఈ సందర్భంగా వారన్నారు.రాష్ట్ర నాయకుల ఆలోచన విధానం బట్టి,వారి ఆశయాలను బట్టి యూనియన్ అభివృద్ధికై నిరంతరం కృషి చేస్తామని 327 యూనియన్ స్టేట్ ఆర్గనైజింగ్ సెక్రెటరీ బి.వెంకట్రాములు



తెలిపారు. ఈ కార్యక్రమంలో డివిజన్ ప్రెసిడెంట్ బి.వెంకట్రాముడు,డివిజన్ సెక్రటరీ అశోక్, సర్కిలర్ సెక్రెటరీ దేవేంద్ర చారి,ప్రెసిడెంట్ ఉదయ్ కుమార్,ట్రెజరర్ శ్రీనివాస్ రెడ్డి, మండల లైన్ ఇన్స్‌పెక్టర్ పురుషోత్తంతో పాటు, కంపెనీ లీడర్లు భాస్కర్, యుగంధర్ రెడ్డి, 327 యూనియన్ జిల్లా వర్కింగ్ ప్రెసిడెంట్ మురళి, డివిజన్ నాయకులు,సర్కిల్ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# ఇఫ్తార్ విందులో పాల్గొన్న
# ఎమ్మెల్యే వాకిటి శ్రీహరి, వంశీ చందర్ రెడ్డి



**మక్తల్ ఏప్రిల్ 03 (జనంసాక్షి)**

పవిత్ర రంజాన్ మాసం పురస్కరించుకొని మక్తల్ మున్సిపాలిటీ పరిధిలోని షరీఫా మజీద్ నందు మక్తల్ టౌన్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు ఏ. రవికుమార్ ఆధ్వర్యంలో మైనార్టీ సోదరులకు ఇఫ్తార్ విందు ఇచ్చారు. ఇఫ్తార్ విందులో ముఖ్య అతిథులుగా మహబూబ్ నగర్ కాంగ్రెస్ పార్టీ పార్లమెంట్ అభ్యర్థి చల్ల వంశీచందర్ రెడ్డి, మక్తల్ నియోజకవర్గం శాసనసభ్యులు వాకిటి శ్రీహరి పాల్గొన్నారు. పవిత్ర రంజాన్ మాసంలో 30 రోజులు ఉపవాస దీక్ష చేపట్టి, ప్రతి ఒక్క జీవితాల్లో వెలుగులను నింపాలని, ఎవరికి ఏ ఆపదలు రాకూడదని, వచ్చిన ఆపదలను తొలగించాలని అల్లాతో ప్రార్థనలు చేస్తూ చాలా పవిత్రంగా నమాజ్ చేయడం జరుగుతుంది. విచ్చేసిన అతిథులు ఈ కార్యక్రమాన్ని ఉద్దేశిస్తూ మాట్లాడుతూ భారతదేశంలో హిందూ ముస్లింలు అన్నదమ్ముల కలిసి- మెలిసి జీవిస్తున్నారని, భారతదేశం ఐక్యమత్యంకు ప్రతిరూపమని, స్నేహభావంతో మెలగాలని ప్రపంచ దేశాల అన్నింటిలో భారతదేశం అగ్ర గ్రామీగా నిలవాలని, భారతదేశం అభివృద్ధి పథంలో పయనించాలని, భారతదేశ ప్రజలందరూ సుఖ సంతోషాలతో జీవించాలని, మైనార్టీ సోదరులు తమ ఉపవాస దీక్షలో ప్రార్థన సమయంలో దేశం శాంతియుతంగా ఉండాలని ప్రార్థన సమయంలో అల్లాహ్ తో ప్రార్థించాలని కోరారు. ఇఫ్తార్ విందులో కాంగ్రెస్ పార్టీ నాయకులు బాలకృష్ణారెడ్డి, రామారావు లక్ష్మారెడ్డి, పోలీస్ చంద్రశేఖర్ రెడ్డి, నాగరాజు గౌడ్, బంగ్లా లక్ష్మీకాంత్ రెడ్డి, గోపాల్ రెడ్డి, అయూబ్ ఖాన్, మహమ్మద్ నూరుద్దీన్, ఫయాజ్ ,అసముద్దీన్, అబ్దుల్ రెహమాన్, సాదిక్, పీర్ పాషా ,శాలం, రహీం పటేల్, మజీద్ కమిటీ సభ్యులు హమీద్ సబ్, అయూబ్, బాబా, అన్వర్ హుస్సేన్, ఏయ్యా, పార్టీ ముఖ్య నాయకులు గొల్లపల్లి నారాయణ ,మందుల నరేందర్, బోయ వెంకటేష్, కట్ట వెంకటేష్, వల్లంపల్లి లక్ష్మన్న, బిల్డర్ తాయప్ప, వాకిటి శ్యామ్, వాకిటి హనుమంతు, పంచలింగాల నాగేష్ ,రవికుమార్, కల్లూరి గోవర్ధన్, నాయకులు పాల్గొన్నారు

# ప్రకృతి వ్యవసాయంతోనే భూమి సారవంతం

## డాక్టర్ ఎస్ డి నల్కర్, కృషి విజ్ఞాన కేంద్రం ప్రధాన శాస్త్రవేత్త

**కొల్చారం ఏప్రిల్ 03 (జనం సాక్షి)**

ప్రకృతి వ్యవసాయం తోనే భూమి సారవంతం అవుతుందని దీంతో అధిక దిగుబడులు సాధించవచ్చు తునికి కృషి విజ్ఞాన కేంద్రం ప్రధాన శాస్త్రవేత్త డాక్టర్ ఎస్ డి నాల్కర్ అన్నారు. బుధవారం కొల్చారం మండలం సంగాయిపేట మంజీరా రైతు ఉత్పత్తి దారుల సహకార సంఘం వద్ద రైతులకు కృషి విజ్ఞాన కేంద్రం ఆధ్వర్యంలో ప్రకృతి వ్యవసాయంపై శిక్షణ కార్యక్రమం నిర్వహించారు ఈ కార్యక్రమానికి ఆయన ముఖ్య అతిథిగా హాజరై మాట్లాడారు. రసాయన ఎరువులు మోతాదుకు మించి వాడడం వల్ల భూమిలో సౌడు శాతం పెరిగిపోయి భూమి పంట పొలాలు నిస్సారమవుతున్నాయన్నారు. భూమిలో రైతుకు పంటకు మేలు చేసే మిత్ర పురుగులు నశించిపోయి రసాయన ఎరువులు సరైన మోతాదులో పంట పొలాలకు అందడం లేదన్నారు. రసాయన ఎరువులు మోతాదుకు మించి వాడడం వల్ల పెట్టుబడి ఖర్చులు పెరిగి పంట దిగుబడులు తగ్గాయి అన్నారు.గతంలో ప్రతి ఏడాది రైతులు తమ పంట పొలాలు సేంద్రియ ఎరువులు వేసే వారన్నారు పచ్చిరొట్ట సాగు సేంద్రీయ వెలుగుల



వినియోగం కారణంగా భూముల్లో మిత్ర పురుగులు పెరిగి రాష్ట్ర ఆయన ఎరువులను అవసరమైన మోతాదులో అందించేవారు ప్రస్తుత పరిస్థితులలో రైతులు సేంద్రియ ఎరువులను సాగును మరిచారన్నారు దీంతో పాటు రసాయన ఎరువుల వినియోగం పురుగుమందుల వాడకం పెరిగిపోయింది అన్నారు. దీంతో పంట పొలాలకు మీరు చేసే మిత్ర పురుగులు తగ్గిపోయి రసాయన ఎరువులు పూర్తిస్థాయిలో పంట ఎదుగుదలకు వినియోగం కావడం లేదు అన్నారు. వర్షాకాలంలో సేంద్రియ ఎరువులు వేయడంతో పాటు జీలుగా జనుము లాంటి పచ్చిరొట్ట పంటలు సాగు చేసుకోవాలని రైతులకు సూచించారు. వేప నూనె కషాయం ను నాటు వేయడానికి వారం రోజుల ముందు నాటు వేసిన 15 రోజుల్లోపు రెండుసార్లు పిచికారి చేయడం వల్ల కాండంతో పురుగు లార్వాలను అరికట్టవచ్చు అన్నారు. దీంతో కాండంతో పురుగు ఉధృతి తగ్గుతుంది అన్నారు. అధిక మోతాదులో రైతులు యూరియా ను వినియోగించడం వల్ల అనేక అనర్ధాలు ఏర్పడుతున్నాయి అన్నారు. వ్యవసాయ అధికారులు సూచించిన మోతాదులో రైతులు యూరియా వినియోగించాలన్నారు. యూరియాను పై పాటుగా మాత్రమే వినియోగించాలన్నారు. పొటాషియం ను పిచికారి చేసే బదులు పై పాటుగా వరి పంట చిరు పొట్ట దశలో ఎకరాకు 25 కిలోల చొప్పున వినియోగించాలని వ్యవసాయ శాస్త్రవేత్తలు సూచించారు. ఈ సందర్భంగా ప్రకృతి వ్యవసాయం ప్రోగ్రామ్ ఇన్చార్జ్ డాక్టర్ రవికుమార్ ప్రకృతి వ్యవసాయంపై అవగాహన కల్పించగా, శాస్త్రవేత్త డాక్టర్ ప్రతాప్ రెడ్డి వరి పంటలో ఎరువుల వాడకం సేంద్రియ పద్ధతిలో పంట సాగు పై రైతులకు అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో కొల్చారం మండలంలోని వివిధ గ్రామాల నిరోషా, ప్రతిభ, అంబిక ,వినీత భవాని, మాజీ జెడ్పిటిసి సభ్యులు శ్రీనివాస్ రెడ్డి రైతు సహకార సంఘం అధ్యక్షులు జితేందర్ రెడ్డి (గణేష్ రెడ్డి), రైతులు షేక్ రెడ్డి నరసింహారెడ్డి ,మల్లయ్య, లక్ష్మయ్య ఆంజనేయులు, నవాజ్ తదితరులు పాల్గొన్నారు.



## నామినికి 81609 నగదు వితరణ

**బెజ్జంకి, ఏప్రిల్ 3, (జనం సాక్షి):**

మండల కేంద్రంలో బుధవారం ఇటీవల మరణించిన ఐలేని మహేందర్ రెడ్డి కుటుంబానికి శ్రీలక్ష్మి నరసింహ స్వామి పురుషుల పొదుపు సంఘం వారు మహేందర్ రెడ్డి గతంలో వరుస క్రమంలో చెల్లించిన నియమిత పొదుపులు 10100 రూపాయలకు గాను బోనస్, వడ్డీ, జిఎఫ్ఎస్ వన్,జిఎఫ్ఎస్ టు,అభయ నిధి విపత్ సహాయం క్రింద నామిని గా ఉన్న ఐలేని మహేందర్ రెడ్డి భార్య ఐలేని సంధ్యకి 81,609రూపాయలు నగదు రూపంలో అందించారు. ఈ కార్యక్రమంలో సమితి అధ్యక్షులు పన్యాల విష్ణువర్ధన్ రెడ్డి,సమితి గణకులు బండారు రాజేందర్, సంఘ అధ్యక్షుడు సంగ రవి, ఉపాధ్యక్షుడు వాసిమల్ల రమేష్, పాలకవర్గ సభ్యులు బొనగం రమేష్,శీలం వెంకటేశం, బుర్ర కిషన్, వడ్లూరి సాయిలు,దుమాల మహేష్, తాడిచెట్టు భూమయ్య, బోనగం నర్సయ్య, బొనగిరి లింగయ్య, వడ్లూరి శ్రీనివాస్, వడ్లూరి మల్లేశం మరియు గణకులు రవీందర్ పాల్గొన్నారు.

# గ్రామ అవసరాలకు ఇసుక తీసుకోవద్దా



- **మకిలి దందాల కోసం కాదు**
- **గుడి నిర్మాణం కోసం ఇసుక తిశాం**

శివ్వంపేట ఏప్రిల్ 3 జనంసాక్షి :

గత 15 సంవత్సరాల క్రితం మండల పరిధిలోని దొంతి చెరువు కట్ట వెడల్పు మరమ్మతుల కోసం కట్ట మైసమ్మ దేవాలయాన్ని తొలగించడం జరిగిందని దొంతి గ్రామస్తులు తెలిపారు. ఈ కట్ట మైసమ్మ దేవాలయాన్ని పునర్మించాలని గ్రామస్తుల మందరము నిశ్చయించుకున్నామని, గ్రామస్తుల కోరిక మేరకు మల్లవరం వెంకట్ రెడ్డి ముందుకు వచ్చి దేవాలయం నిర్మాణానికి అన్ని విధాల సహకరిస్తానని గత మార్చి నెలలో దేవాలయం నిర్మాణానికి శంకుస్థాపన చేయడం జరిగిందన్నారు. ఆలయం నిర్మాణం కోసం ఇసుక అవసరం కాగా గ్రామ చెరువు శిఖం నుంచి దేవాలయం నిర్మించే ప్రాంతానికి మంగళవారం ఇసుకను తరలిస్తుండగా గుర్రం శ్రీకాంత్ రెడ్డి అనే వ్యక్తి ఇసుకను తరలిస్తున్న మల్లవరం వెంకటరెడ్డిని చంపుతానని దాడికి యత్నించడం ఎంతవరకు ఎంత వరకు సమంజసం అని గ్రామస్తులు ప్రశ్నించారు. కట్ట మైసమ్మ దేవాలయం పునర్నిర్మాణపై బుధవారం గ్రామస్తులందరూ గ్రామ పంచాయతీ వద్ద విలేకరులతో సమావేశం ఏర్పాటు చేసి ఇసుక తరలింపు విధానంపై వివరించారు. ఇసుక తరలింపు విషయంపై మేము పోలీసు, రెవెన్యూ శాఖలకు సమాచారం ఇచ్చి వారి అనుమతులు తీసుకోవడం జరిగిందని గ్రామస్తులు తెలిపారు. ఒక ఛానల్లో ఇసుకను అక్రమంగా తరలిస్తున్నారని తప్పుడు కథనాన్ని ప్రసారం చేయడంపై మహిళలతో పాటు గ్రామస్తులు దొంతి గ్రామ పంచాయతీ ముందు నిరసన వ్యక్తం చేశారు. పిచ్చి కథనాలతో దేవాలయ నిర్మాణాన్ని అడ్డుకోలేరని వారు మండిపడ్డారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ గ్రామానికి చెందిన కొందరు వ్యక్తులు టిఆర్ఎస్ అధికారంలో ఉన్నన్ని రోజులు దొంగ దందాలు, నకిలీ, మకిలీ దందాలు, ఇసుక తవ్వకాలు అక్రమంగా, వారు ఎలాంటి అనుమతులు తీసుకోకుండా ఈ మకిలి దందాలు నిర్వహించారని అటువంటి వ్యక్తులే ఇప్పుడు గగ్గోలు పెట్టడం ఎంతవరకు సమంజసం అని ప్రశ్నించారు. తప్పుడు కథనాన్ని ప్రచారం చేసిన ఛానల్ పై జిల్లా అధికారులకు ఫిర్యాదు చేస్తామన్నారు. ఈ నిరసన కార్యక్రమంలో గ్రామస్తులు మల్లవరం వెంకట్ రెడ్డి, బానగారి శ్రీనివాస్, చుక్క శ్రీనివాస్, పిట్ల నరేష్, బెస్త సత్తయ్య, పిట్ల కృష్ణ, సాకలి దుర్గయ్య, కుంట కృష్ణ, కోరి పత్తి రాములు, నల్ల రాములు, రమేష్, బానగారి సత్తయ్య, నీరుడి బిక్షపతి, పోచయ్యల తోపాటు మహిళలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.



## ఆధారాలు లేకుండా తరలిస్తున్న లక్ష రూపాయలు సీజ్

**తూప్రాన్ ఏప్రిల్ 3( జనం సాక్షి)**

ఎటువంటి పత్రాలు లేకుండా కార్లో తరలిస్తున్న లక్ష రూపాయల నగదు పట్టుకుని సీజ్ చేసినట్టు ఎస్ఐ శివానంధం తెలిపారు. వివరాల ప్రకారం తూప్రాన్ బై పాస్ లోం గల రెడ్డి ఫ్యామిలీ దభా దగ్గర నిర్వహించిన తనిఖీలో మహారాష్ట్ర నాందేడ్ కి చెందిన గీత కులకర్ణి బస్ లో ప్రయాణిస్తుండగా తనిఖీ చేసి ఆమె దగ్గరా ఎటువంటి ఆధారాలు లేని లక్ష రూపాయలు సీజ్ చేసి ఆమెకు రసీదు ఇచ్చి సిద్దిపేట డిటిఓ కార్యాలయానికి తరలించినట్టు తెలిపారు.

## కారు దిగి..కాంగ్రెస్‌లో చేరిన మామిడి మోహన్ రెడ్డి

**దౌల్తాబాద్ ఏప్రిల్ 3 (జనం సాక్షి)**



బిఆర్ఎస్ రాష్ట్ర నాయకులు, ప్రజాహిత ఫౌండేషన్ వ్యవస్థాపకులు మామిడి మోహన్ రెడ్డి బుధవారం మెదక్ ఇంచార్జ్ దేవాదాయ శాఖ మంత్రి కొండ సురేఖ ఆధ్వర్యంలో కాంగ్రెస్ పార్టీలోకి చేరారు. మంత్రి కొండ సురేఖ కాంగ్రెస్ పార్టీలోకి మోహన్ రెడ్డిని ఆహ్వానించారు. ఈ సందర్భంగా మామిడి మోహన్ రెడ్డి మాట్లాడుతూ రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డిని, వైద్య ఆరోగ్యశాఖ మంత్రి రాజనర్సింహను హైదరాబాదులో తన నివాసంలో మర్యాదపూర్వకంగా కలిసి పుష్పగుచ్చం అందజేశారు. మెదక్ పార్లమెంట్ అభ్యర్థి నీలం మధు గెలుపు కోసం పార్టీ నాయకులతో కలిసి కృషి చేస్తానని అన్నారు. ఈ కార్యక్రమంలో మెదక్ ఎమ్మెల్యే మైనంపల్లి రోహిత్, గజ్వేల్ మాజీ ఎమ్మెల్యే తూముకుంట నర్సారెడ్డి, దుబ్బాక నియోజకవర్గ ఇన్చార్జి చెరుకు శ్రీనివాస్ రెడ్డి, సిద్దిపేట నియోజకవర్గ ఇన్చార్జ్ పూజలహరి కృష్ణ, మైనంపల్లి హనుమంతరావు ఆవుల రాజిరెడ్డి, చాగండ్ల నరేంద్రనాథ్, జిల్లా కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు చెరుకు విజయ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## పట్టణంలో కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో ఇఫ్తార్ కార్యక్రమం

**సదాశివపేట ఏప్రిల్ 3 (జనం సాక్షి) :**



మంగళవారం రాత్రి సదాశివపేట పట్టణంలోని ఆరవ వాడు సిద్దపూర్ కాలనీలో రంజాన్ ఉపవాస దీక్షలను పురస్కరించుకొని మైనార్టీ సోదరీ సోదరీమణులకు కాంగ్రెస్ మైనార్టీ అధ్యక్షులు ఎండి చోటు బాయ్ ఆధ్వర్యంలో ఇఫ్తార్ విందును ఏర్పాటు చేయడం జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా టి సి హెచ్ సి చైర్మన్ నిర్మల జగ్గారెడ్డి పాల్గొనడం జరిగింది. ఈ సందర్భంగా నిర్మల జగ్గారెడ్డి మాట్లాడుతూ రంజాన్ ఉపవాస దీక్షలా వేలా ఇలాంటి మహోన్నత కార్యక్రమం దానధర్మాలు చేయడం సమాజంలో మంచి పరిణామం అని చోటు బాయ్ సేవలు మరిన్ని ఇలాగే జరపాలని ఆమె చోటుబాయిని అభినందించడం జరిగింది. ముస్లిం సోదరీమణులకు నిర్మల జగ్గారెడ్డి చేతుల మీదుగా ఎండి చోటు బాయ్ ఆధ్వర్యంలో మహిళలకు చీరల పంపిణీ చేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు రామ్ రెడ్డి సదాశివపేట పట్టణ అధ్యక్షులు మునిపల్లి సత్యనారాయణ పట్టం సుభాష్ సిద్దన్న పాటిల్ రమేష్ గుండు రవి అనీష్ వసీం బాబార్ జాకీర్ సాబీర్ నిషిత్ తదితరులు ముస్లింలు సోదరులు సోదరీమణులు ఇఫ్తార్ విందులో పాల్గొనడం జరిగింది.